


# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 190, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, శుక్రవారం - 16 - ఆగష్టు - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## బంగ్లాదేశ్‌లోని హిందువుల భద్రతపై 140 కోట్ల మంది భారతీయుల్లో ఆందోళన



పొరుగు దేశాల్లో భారత్ శాంతి, సౌభ్రాతృత్వం కోరుకుంటుందన్న ప్రధాని

రాబోయే రోజుల్లోనూ బంగ్లాదేశ్‌కు అండగా ఉంటామని హామీ

## తిరుమలలో శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు



## స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న రాహుల్‌గాంధీ.. అరుదైన ఘనత

పదేళ్ల తర్వాత స్వాతంత్ర్య వేడుకలకు ప్రతిపక్ష నేత

ఒలింపిక్ వీరుల మధ్య కూర్చున్న రాహుల్‌గాంధీ

ప్రతిపక్ష నేత హోదాలో హాజరు



## ఎన్టీఆర్ మ్యూజియంను ఏర్పాటు చేయాలని చంద్రబాబును కోరాం



గుంటూరులోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

# హరీశ్ రావుకు సిగ్గుంటే... చీము నెత్తురు ఉంటే రాజీనామా చేయాలి

- రుణమాఫీ సాధ్యం కాదని కొంతమంది వక్రభాష్యం చెప్పారని ఆగ్రహం
- రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి చూపించాం
- కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం గాంధేయవాదమన్న ముఖ్యమంత్రి
- రైతు రుణమాఫీ చేస్తే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్ రావు సవాల్ చేశారు
- త్వరలో రైతు భరోసా ప్రారంభిస్తాం
- ఎన్నికల్లో ఓడిపోయినా కేటీఆర్‌కు బుద్ధి రాలేదని చురక



హైదరాబాద్: వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా తాము ఇప్పటికే రుణమాఫీ చేస్తున్నామని, త్వరలో రైతు భరోసా పథకాన్ని కూడా ప్రారంభిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ సాధ్యం కాదని కొంతమంది వక్రభాష్యం చెప్పారని, కానీ తాము అమలు చేసి చూపించామన్నారు. రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసి చూపిస్తున్నామన్నారు. ఈ ఏడాది నుంచి ఫసల్‌బీమాలో చేరాలని నిర్ణయించామన్నారు. గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో



సీఎం రేవంత్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఎందరో మహనీయుల త్యాగఫలమని ముఖ్యమంత్రి అన్నారు. అందెశ్రీ రాసిన గీతాన్ని తాము రాష్ట్ర గీతంగా ప్రకటించామని గుర్తు చేశారు.

మిగతా..2లో

## వీపు చింతపండు చేస్తాం

ఎక్కడ చూసినా రేవంత్ సోదరులే కనిపిస్తున్నారన్న కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసిందని విమర్శ

బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవాల్సిన ఖర్మ తమకు లేదని వ్యాఖ్య



హైదరాబాద్: రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇచ్చారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఆగస్ట్ 15వ తేదీ వచ్చినా రూ. 2 లక్షల రుణమాఫీ కాలేదని... అందుకే తెలంగాణకు రావాలని పిలుస్తున్నా రాహుల్ గాంధీ రావడం లేదని ఎద్దేవా చేశారు. తమది కుటుంబ పాలన అని విమర్శించారని... ఇప్పుడు ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డి సోదరులే కనిపిస్తున్నారని దుయ్యబట్టారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండానే 30 వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసిందని విమర్శించారు. మిగతా..2లో

## నాగార్జున సాగర్‌కు పెరిగిన వరద..

ఆరుగేట్లు ఎత్తిన అధికారులు



- క్రస్ట్ గేట్ల ద్వారా 48,600 క్యూసెక్కులు, పవర్‌హౌస్ ద్వారా 29,313 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ ద్వారా 600 క్యూసెక్కులు, రైట్ కెనాల్ 7678 క్యూసెక్కులు విడుదల

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం

విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయజెండాను ఎగురవేసిన చంద్రబాబు

గత ఐదేళ్లలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను తిరిగి తెస్తామన్న బాబు



ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించిందని వ్యాఖ్య

120కి పైగా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచామన్న చంద్రబాబు

## త్వరలోనే స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తుంది..



కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

ఉప ఎన్నికలో తప్పకుండా రాజయ్య గెలుస్తారు

# ప్రధానిగా తన రికార్డును తానే బద్దలుకొట్టిన మోదీ

- నెహ్రూ, ఇందిరాగాంధీ తర్వాత ఆ ఘనత సాధించిన ప్రధానిగా మోదీ
- వరుసగా 11సార్లు ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన మోదీ
- జవహర్‌లాల్ నెహ్రూ 17 సార్లు, ఇందిరాగాంధీ 16 సార్లు జెండా ఆవిష్కరణ
- ప్రధానులుగా ఒక్కసారి అవకాశం పొందలేకపోయిన గుల్జారీలాల్ నందా, చంద్రశేఖర్



ఢిల్లీ: స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా చారిత్రక ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అత్యంత అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. ఎర్రకోటపై వరుసగా 11వ సారి జెండా ఎగురవేసిన మూడో ప్రధానిగా రికార్డులకెక్కారు. మిగతా..2లో



## తెలంగాణలో మరో మూడ్రోజులు వర్షాలు...

ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

ఆదిలాబాద్, జనగామ, హైదరాబాద్ తదితర జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని హెచ్చరిక

# కలెక్టర్లు ఆల్ రౌండర్లుగా తయారవ్వాలి

- డీజిల్ ధరలు పెరగడంతో ఆదాయం తగ్గిందన్న ఓ ఆటోడ్రైవర్
- ఎలక్ట్రిక్ ఇంజిన్ గా మార్చుకోవాలని చంద్రబాబు సలహా
- వేదికపైకి కలెక్టర్ ను పిలిచి ఆటోడ్రైవర్ సమస్యను పరిష్కరించాలి
- అన్న క్యాంటీన్ బ్యాంక్ అకౌంట్ వివరాలు ఇవే... విరాళాలు ఇవ్వండి
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన అన్న క్యాంటీన్లు
- గుడివాడలో క్యాంటీన్ ను ప్రారంభించిన చంద్రబాబు
- ఎస్బీఐలో అన్న క్యాంటీన్ అకౌంట్



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు తన అర్ధాంగి నారా భువనేశ్వరితో కలిసి గుడివాడలో అన్న క్యాంటీన్ పునఃప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన వివిధ వర్గాలతో ముఖాముఖి నిర్వహించారు. ఓ ఆటోడ్రైవర్ వేదికపైకి వచ్చి... డీజిల్ ఖర్చులు పెరిగిపోతున్నాయని, వచ్చే ఆదాయం మిగలడంలేదని, దానికి దానికి సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. అందుకు చంద్రబాబు స్పందిస్తూ... "నీ ఆటో డీజిల్ ఇంజిన్ ను ఎలక్ట్రిక్ ఇంజిన్ గా మార్చేయ్... అప్పుడు ఇంధన ఖర్చు తగ్గుతుంది కదా... అలా మార్చొచ్చా... దానిపై నీకేమైనా అవగాహన ఉందా?" అని అడిగారు. ఆ ఆటోడ్రైవర్ బదులిస్తూ... మిగతా..2లో



## మహారాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సీరియస్ వార్నింగ్

- ఉచితాలు పంచేందుకు డబ్బు ఉంటుంది కానీ పరిహారం చెల్లించేందుకు లేదా? అంటూ ప్రశ్న
- ప్రైవేట్ ల్యాండ్ ను నిబంధనల ప్రకారం సేకరించలేదని వ్యాఖ్య
- 60 ఏళ్లుగా బాధితుడికి పరిహారం ఇవ్వకపోవడంపై సుప్రీం బెంచ్ ఫైర్
- ఉచిత పథకాలను సస్పెండ్ చేస్తామని హెచ్చరిక

## బంగ్లాదేశ్‌లోని హిందువుల భద్రతపై 140 కోట్ల మంది భారతీయుల్లో ఆందోళన

ఢిల్లీ: బంగ్లాదేశ్‌లోని హిందువులు, ఇతర మైనార్టీల భద్రతపై 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనగా ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. పొరుగు దేశాల్లో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివెరియాలనే భారత్ కోరుకుంటుందని తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటపై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన మోదీ అనంతరం జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో వీలైనంత వేగంగా తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొనాలని కోరుకుంటున్నట్టు మోదీ చెప్పారు. అక్కడి హిందువులు, మైనార్టీల భద్రతపై 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనగా ఉన్నారని తెలిపారు. మానవ జాతి సంక్షేమం కోసమే భారత్ ఆలోచిస్తుందని, ఇండియా తన వికాస్ యాత్రలో రాబోయే రోజుల్లో బంగ్లాదేశ్‌కు అండగా ఉంటుందని వివరించారు. రిజర్వేషన్ల విషయంలో జూన్ నుంచి బంగ్లాదేశ్ అట్టుడుకుతోంది. ఇవి ఇటీవల తీవ్ర రూపం దాల్చడంతో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి దేశం విడిచి భారత్‌కు చేరుకున్నారు. ప్రస్తుతం ఆమె భారత్‌లోనే రాజకీయ ఆశ్రయం పొందారు.

## తిరుమలలో శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం నుంచి శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం శ్రీదేవి , భూదేవి సమేత మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు తీసుకువచ్చి హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విగ్రహాలకు అభిషేకం చేశారు. వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట , మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. పవిత్రోత్సవాల కారణంగా ఆలయంలో తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న రాహుల్‌గాంధీ.. అరుదైన ఘనత

ఢిల్లీ: ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ అందరి దృష్టిని ఆకర్షించారు. తెల్లని కుర్తా ధరించి వేడుకలకు హాజరైన ఆయన ఒలింపిక్ వీరులు మనూ భాకర్, సరబ్‌జోత్ సింగ్, ఆర్పీ శ్రీజేశ్, భారత హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ తదితరులతో కలిసి కూర్చున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న రాహుల్.. పదేళ్ల తర్వాత స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న తొలి ప్రతిపక్ష నేతగా రికార్డులకెక్కారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదా పొందేందుకు అవసరమైనన్ని స్థానాలను ప్రతిపక్ష పార్టీలేవీ సాధించలేకపోయాయి. ఫలితంగా 2004 నుంచి 2024 వరకు ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 99 స్థానాలను దక్కించుకోవడంతో లోక్‌సభలో అతిపెద్ద రెండో పార్టీగా అవతరించింది. దీంతో జూన్ 25న ఆయన ప్రధాన ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. అదే హోదాలో నేడు స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్నారు. ఫలితంగా పదేళ్ల తర్వాత ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న నేతగా రాహుల్ నిలిచారు.

## ఎన్టీఆర్ మ్యూజియంను ఏర్పాటు చేయాలని చంద్రబాబును కోరాం

అమరావతి: ఎందరో మహానుభావులు ఎన్నో త్యాగాలు చేసి, మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఆనాడు దాదాపు 40 కోట్ల మంది దేశ ప్రజలు స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములయ్యారని చెప్పారు. ఇప్పుడు దేశ జనాభా 144 కోట్లకు చేరుకుందని... దేశ ఐక్యతను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. దేశ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. గుంటూరులోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని పురందేశ్వరి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మోర్చాల రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ, 2040 నాటికి వికసిత భారత్ ను చూడాలనేది మోదీ లక్ష్యమని... వికసిత ఏపీ కోసం అందరం కలిసి పని చేద్దామని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిందని పురందేశ్వరి చెప్పారు. కూటమికి రాష్ట్ర ప్రజలు గొప్ప విజయాన్ని అందించారని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అందరం కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం 'వారధి' అనే కార్యక్రమాన్ని బీజేపీ ప్రారంభించిందని పురందేశ్వరి చెప్పారు. ఈరోజు నుంచి అన్ని బీజేపీ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించి, వాటి వివరాలను ఒక యాప్ లో కూడా పెడతామని చెప్పారు. అందరం ప్రజా సేవకులుగా పని చేద్దామని... బాధితుల కన్నీరు తుడుద్దామని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ మ్యూజియంను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబును కోరామని తెలిపారు.

## నాగార్జున సాగర్‌కు పెరిగిన వరద..

హైదరాబాద్: నాగార్జున సాగర్ జలాశయానికి వరద పెరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వరద పోటెత్తింది. ఎగువ కురిసిన వర్షాలకు కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టులకు వరద రాగా.. డ్యామ్ జలకళను సంతరించుకున్నది. ఇప్పటికే జలాశయం నిండకుండను తలపిస్తున్నది. ప్రస్తుతం డ్యామ్‌కు 95వేల క్యూసెక్కులకుపైగా వరద వస్తుండగా.. అధికారులు ఆరుగేట్లను ఎత్తివేశారు. సాగర్ ప్రస్తుత, పూర్తి నీటిమట్టం 590 అడుగుల మేర నీరున్నది. ప్రస్తుతం, పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలున్నది. అవుట్ ఫ్లో 95,469 క్యూసెక్కులుగా ఉన్నది. క్రస్ట్ గేట్ల ద్వారా 48,600 క్యూసెక్కులు, పవర్‌హౌస్ ద్వారా 29,313 క్యూసెక్కులు, ఎల్ఎల్‌సీ ద్వారా 600 క్యూసెక్కులు, రైట్ కెనాల్ 7678 క్యూసెక్కులు విడుదలవుతున్నది. నాలుగు రోజుల కిందటి వరకు వరద ప్రవాహం రావడంతో 24 గేట్లు.. ఆ తర్వాత 18 గేట్లను ఎత్తి నీటి దిగువకు వదిలారు. దాంతో పరవళ్లను తిలకించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో సాగర్‌కు క్యూ కట్టారు. ఆ తర్వాత ప్రవాహం తగ్గడంతో అధికారులు గేట్లను మూసివేశారు. తాజాగా వరద రావడంతో నిన్న రెండు గేట్లను ఎత్తగా.. గురువారం మరింత పెరిగింది. దాంతో ఆరు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. సెలవులు మొదలుకావడంతో సాగర్ వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నది.

## తొందరలోనే స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తుంది..

హైదరాబాద్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో తొందరలోనే ఉప ఎన్నిక వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆ ఉప ఎన్నికలో తప్పకుండా రాజయ్య గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ సమక్షంలో స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కీలక నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక రావడం ఖాయమని.. బీఆర్ఎస్ గెలవడం ఖాయమని కేసీఆర్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిపై హైకోర్టులో కూడా తీర్పు రిజర్వ్ చేశారని.. సానుకూల తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. %పార్టీ ఫిరాయింపులకు సంబంధించి ముగ్గురు ఎమ్మెల్యేలపై హైకోర్టులో పిటిషన్ వేశామని కేటీఆర్ అన్నారు. కడియం శ్రీహరితో పాటు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్ మీద తీర్పు హైకోర్టులో రిజర్వ్‌లో ఉందని అన్నారు. మిగతా వాళ్ల మీద సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచన ఉందన్నారు. ఇదే విషయమై ఢిల్లీలో కూడా కలిశామని చెప్పారు. ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్‌కు పిటిషన్లు ఇచ్చినా పట్టించుకోవడం లేదని అన్నారు. అందుకే స్పీకర్ చేస్తున్న జాప్యం, రాజకీయ పక్షపాత వైఖరిపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ నుంచి దూరమైన మంచి నాయకులు తిరిగి రావడం విజయఢంకా మోగించడానికి మంచి ముందడుగు అని మనస్ఫూర్తిగా నమ్ముతున్నా అని చెప్పారు.

## వీపు చింతపండు చేస్తాం

మొదటి పేజీ తరువాయి



ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకపోతే ప్రభుత్వాన్ని ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు. రేవంత్ బావమరిది కంపెనీకి రూ. 1,000 కోట్ల టెండర్ ఇచ్చారని ఆరోపించారు. మాయ మాటలతో ప్రభుత్వాన్ని ఎక్కువ రోజులు నడపలేరని చెప్పారు. కడియం కావ్యను, కడియం శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని అన్నారు. బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవాల్సిన ఖర్మ తమకు లేదని కేటీఆర్ చెప్పారు. బీజేపీతో తమకు ఒప్పందాలు ఉంటే కవిత ఇన్ని రోజులు జైల్లో ఉంటుందా? అని ప్రశ్నించారు. హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు చేస్తామని అన్నారు. మోసం చేయడం కాంగ్రెస్ నైజమని... బీసీ రిజర్వేషన్లను పెంచకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తారని విమర్శించారు.

# హరీశ్ రావుకు సిగ్గుంటే... చీము నెత్తురు ఉంటే రాజీనామా చేయాలి

మొదటి పేజీ తరువాయి

తమ సిద్ధాంతం గాంధేయవాదమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రూ.7 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దారుణంగా దెబ్బతీశారని ఆరోపించారు. పదేళ్లలోనే తెలంగాణ అప్పు పది రెట్లు పెరిగిందన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. తమ అమెరికా పర్యటనలో ప్రపంచబ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యామన్నారు. తక్కువ వడ్డీకే రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై తమ మధ్య సానుకూల చర్చలు జరిగాయన్నారు. పంచవర్ష ప్రణాళికలు రచించి, ఈ దేశానికి వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి అన్నవి రెండు కళ్లు అని నమ్మి ఆ దిశగా అడుగులు వేయించిన దార్శనికుడు నెహ్రూ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్టులు కట్టిందన్నారు. బీహెచ్ఈఎల్, ఈసీఐఎల్, ఐడీపీఎల్, మిథాని వంటి ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలను నెలకొల్పామన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి ప్రతి పౌరుడికి అందుబాటులోకి తెచ్చిన ఘనత ఇందిరాగాంధీదే అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన హరిత విప్లవంతోనే ప్రపంచంలోనే అత్యధిక ఆహారధాన్యాల ఉత్పత్తి మన వద్ద జరుగుతోందన్నారు.

### హరీశ్ రావుకు సిగ్గుంటే... చీము నెత్తురు ఉంటే రాజీనామా చేయాలి: రేవంత్ రెడ్డి

ఇచ్చిన హామీ మేరకు తాము రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, హరీశ్ రావుకు సిగ్గుంటే... చీము నెత్తురు ఉంటే తన పదవికి రాజీనామా చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలోని వైరాలో ఏర్పాటు చేసిన మూడో విడత రైతు రుణమాఫీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అడ్డా అన్నారు. 2022 మే 6న చెప్పిన రైతు డిక్లరేషన్ ప్రకారం రుణమాఫీ చేశామన్నారు. రుణమాఫీపై తాము హామీ నిలబెట్టుకున్నందున హరీశ్ రావు రాజీనామా చేస్తే సిద్దిపేటకు పీడ విరగడవుతుందన్నారు. అమరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్ రావే అన్నారని గుర్తు చేశారు. రైతు రుణమాఫీని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సవాల్‌గా తీసుకొని చేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కావాలంటే 8 నెలల ఇందిరమ్మ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. కేసీఆర్, కేటీఆర్ తెలంగాణ జనాన్ని అవమానిస్తున్నారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు తాము నిరంతరం కష్టపడుతున్నామన్నారు. కాంగ్రెస్ మోసం చేసిందంటూ కేటీఆర్ అబద్ధాలు చెప్పడం సరికాదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ కేటీఆర్‌కు బుద్ధి రాలేదని చురక అంటించారు. బీఆర్ఎస్ బతుకు ఇప్పటికే బస్టాండ్ అయిందన్నారు. బంజారాహిల్స్ బస్టాండ్‌లో అడుక్కుతినే పరిస్థితి బీఆర్ఎస్ పార్టీది అని ఎద్దేవా చేశారు. ప్రజలు బీఆర్ఎస్‌ను బొందపెట్టి బంగాళాఖాతంలో కలిపేశారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత, రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత తనదే అన్నారు. జై కాంగ్రెస్ నినాదాలతో ఫాంహౌస్‌లోని కేసీఆర్, ఢిల్లీలోని మోదీ బెదరాలన్నారు.



### సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌస్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌస్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత ఈ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మొదటి పంప్ హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించగా, మూడో పంప్ హౌస్‌ను ఉమ్మడి ఖమ్మం జిల్లాకే చెందిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రారంభించారు.

### నా కల నెరవేరింది: తుమ్మల

సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవంతో తన రాజకీయ కల నెరవేరిందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. పంప్ హౌజ్ మోటర్లు పాడవకుండా ఉండేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల బిజీ షెడ్యూల్‌లోను ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవం కోసం వచ్చారన్నారు. రైతు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి రాములవారి పాదాల వద్ద ప్రకటన చేశారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్ట్ 15 వరకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఇవాళ సగర్వంగా వైరా సభ నిర్వహిస్తున్నామన్నారు. నాగార్జున సాగర్ నీళ్ళు రాని పక్షంలో గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టుకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ సమయంలో 70 రోజుల్లో వైరా లింక్ కెనాల్ పూర్తి చేశామన్నారు. తమ ప్రభుత్వం నీరు అందించి సాగుకు దన్నుగా నిలుస్తోందన్నారు. అలాగే రుణమాఫీ చేసి రైతన్నల పక్షమని నిరూపించుకున్నామన్నారు. మిగిలిన సీతారామ ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు సకాలంలో పూర్తి చేస్తామన్నారు.

## ప్రధానిగా తన రికార్డును తానే బద్దలుకొట్టిన మోదీ

మొదటి పేజీ తరువాయి

మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1947 నుంచి 1964 మధ్య 17 సార్లు ఎర్రకోటపై జెండా ఎగురవేశారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ 16 సార్లు ఆ ఘనత సాధించారు. మోదీ 11 సార్లు ఎర్రకోటపై జెండాను ఆవిష్కరించి అత్యధికసార్లు మువ్వన్నెల జెండాను ఎగురవేసిన మూడో ప్రధానిగా రికార్డులకెక్కారు. నెహ్రూ వరుసగా 17 సార్లు జెండాను ఆవిష్కరించగా, ఇందిర మాత్రం 1966-1977, 1980-1984 మధ్య రెండు దఫాలుగా 16 సార్లు ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. మోదీ మాత్రం వరుసగా 11సార్లు జెండాను ఆవిష్కరించారు. మోదీ కంటే ముందు యూపీఏ ప్రభుత్వంలో మన్మోహన్‌సింగ్ 2004-2014 మధ్య పదిసార్లు వరుసగా జెండాను ఆవిష్కరించారు. గుల్జారీలాల్ నందా, చంద్రశేఖర్ ప్రధానమంత్రులుగా పనిచేసినప్పటికీ మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించే అవకాశం వారికి ఒక్కసారి కూడా రాలేదు. చంద్రశేఖర్ నవంబర్ 1990 నుంచి జూన్ 1991 వరకు ప్రధానిగా పనిచేశారు. గుల్జారీలాల్ నందా 1964లో మే 27 నుంచి జూన్ 9 వరకు ఒకసారి, ఆ తర్వాత 1966లో జనవరి 11 నుంచి అదే నెల 24 వరకు రెండోసారి ప్రధానమంత్రిగా ఉన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి, మొరార్జీ దేశాయ్ రెండేసి సార్లు జెండాను ఆవిష్కరించారు.

ప్రధానిగా తన రికార్డును తానే బద్దలుకొట్టిన మోదీ

వరుసగా మూడోసారి ప్రధాని బాధ్యతలను చేపట్టి రికార్డు పుటల్లోకెక్కిన మోదీ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన ఏకధాటిగా 98 నిమిషాల పాటు ప్రసంగించారు. అంటే... ఆయన ప్రసంగం గంటన్నరకు పైగా కొనసాగింది. 2016లో ఆయన 96 నిమిషాల పాటు ప్రసంగించి అత్యధిక సమయం ప్రసంగించిన పీఎంగా ఘనత సాధించారు. ఇప్పుడు ఆయన రికార్డును ఆయనే అధిగమించారు. 1947 లో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 72 నిమిషాల పాటు ప్రసంగించారు. మోదీకి ముందువరకు నెహ్రూదే అత్యధిక సమయం ప్రసంగించిన రికార్డు. నెహ్రూకు మరో రికార్డు కూడా ఉంది. 1954లో అత్యల్పంగా 14 నిమిషాలు మాత్రమే ఆయన ప్రసంగించారు. 1966లో ఇందిరాగాంధీ కూడా 14 నిమిషాలు మాత్రమే ప్రసంగించారు.

# కలెక్టర్లు అల్ రౌండర్లుగా తయారవ్వాలి

ఇంజిన్ మార్చడంపై తనకు అవగాహన లేదని, కానీ కొత్త ఎలక్ట్రిక్ ఆటో కొనాలంటే రూ.3 లక్షలు ఖర్చవుతుందని తెలిపాడు. సభలో కూర్చున్న కొందరు... ఆ ఇంజిన్ స్థానంలో ఎలక్ట్రిక్ ఇంజిన్ ను ఏర్పాటు చేయవచ్చు అని తెలిపారు. దాంతో చంద్రబాబు "కలెక్టర్" అని పిలిచారు. జిల్లా కలెక్టర్ వేదికపైకి రాగానే... "కలెక్టర్లు ఆల్ రౌండర్లుగా తయారవ్వాలి... ఇలాంటి విషయాల్లో కూడా పరిజ్ఞానం పెంచుకోవాలి" అని సూచించారు. దాంతో సభలో నవ్వులు విరబూశాయి. "డీజిల్ ఇంజిన్ స్థానంలో ఎలక్ట్రిక్ ఇంజిన్ ఏర్పాటు చేసుకుంటే ఖర్చు తగ్గి, ఆదాయం పెరుగుతుంది. నేను మొట్టమొదటగా ఈ విధానాన్ని నీ ఆటోతోనే ప్రారంభిస్తా. దాన్ని నువ్వు ఇంట్లోనే చార్జింగ్ పెట్టుకోవచ్చు. నువ్వొకసారి కలెక్టర్ ను కలువు... ఏం చేయాలో వారు దిశానిర్దేశం చేస్తాం... దాని ప్రకారం ముందుకెళదాం" అంటూ సీఎం చంద్రబాబు ఆ ఆటోడ్రైవర్ కు హామీ ఇచ్చారు. ఈ క్యాంటీన్లలో కేవలం రూ. 5కే టిఫిన్, లంచ్, డిన్నర్ దొరుకుతాయి. మరోవైపు అన్న క్యాంటీన్ల ప్రారంభం సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... ఎంతో మంది పేదలు తినడానికి తిండి లేక పస్తులు పడుకుంటున్న సందర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపుతున్నామనే సంతోషం తనకు ఉందని చెప్పారు. పేదలకు అన్నం పెట్టే ఈ మంచి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. తమ వంతుగా ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరారు. అన్న క్యాంటీన్ బ్యాంకు ఖాతా వివరాలను వెల్లడించారు.

అన్న క్యాంటీన్ బ్యాంకు ఖాతా వివరాలు:



బ్యాంకు - స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అకౌంట్ పేరు - అన్న క్యాంటీన్స్, అకౌంట్ నెంబర్ - 37818165097, IFSC - SBIN0020541 , బ్రాంచ్ - చంద్రమౌళి నగర్, గుంటూరు.

ఏపీలో అన్న క్యాంటీన్లు ప్రారంభం... టిఫిన్, భోజనాల టైమింగ్స్ ఇవే!

అన్న క్యాంటీన్లలో రూ. 5కే టిఫిన్, భోజనాన్ని అందిస్తారు. నామమాత్రపు ధరతో పేదలు కడుపు నింపుకోవాలనే లక్ష్యంతో ఈ క్యాంటీన్లను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంటీన్లలో మూడు పూటలా కలిపి ప్రతి రోజు 1.05 లక్షల మందికి ఆహారాన్ని సరఫరా చేయనున్నారు. ఉదయం 35 వేల మందికి అల్పాహారం, మధ్యాహ్నం 35 వేల మందికి భోజనం, రాత్రి మరో 35 వేల మందికి భోజనం అందించనున్నారు. ఉదయం 7.30 నుంచి 10 గంటల వరకు టిఫిన్ అందుబాటులో ఉంటుంది. మధ్యాహ్నం 12.30 నుంచి 3 గంటల వరకు భోజనాన్ని అందిస్తారు. రాత్రి 7.30 నుంచి 9 గంటల వరకు డిన్నర్ ఉంటుంది.

### సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం

అమరావతి: స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత ఐదేళ్లలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను తిరిగి తెస్తామని తెలిపారు. ఏపీ ప్రజలకు మళ్లీ ఐదేళ్ల తర్వాత స్వాతంత్ర్యం లభించిందన్న చంద్రబాబు.. ఐదేళ్లుగా ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందించేందుకు కట్టుబడి ఉంటామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖల్ని పునరుద్ధరించే లక్ష్యంతో 100 రోజుల ప్రణాళికతో అన్ని శాఖల్లో సమీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని కూడా లేని పరిస్థితిలో నాడు పాలన ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అటువంటి పరిస్థితి నుంచి ప్రభుత్వాన్ని పట్టాలెక్కించమన్నారు. ప్రజల సహకారం, తమకు ఉన్న అనుభవంతో నిలదొక్కుకున్నట్లు తెలిపారు. 120కి పైగా సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచామని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమంగా నిలిచామన్నారు. రూ. 16 లక్షల కోట్ల పెట్టుబడులకు వివిధ సంస్థలతో ఒప్పందాలు చేసుకుని అందరి దృష్టిని ఆకర్షించామని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## మహారాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సీరియస్ వార్నింగ్



మహారాష్ట్ర: 'ఉచిత పథకాలకు ప్రభుత్వం వద్ద డబ్బు ఉంటుంది కానీ భూసేకరణలో బాధితులకు చెల్లించేందుకు మాత్రం డబ్బు లేదా?' అంటూ మహారాష్ట్ర సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అరవై ఏళ్లుగా బాధితుడికి డబ్బు చెల్లించకపోవడంపై సీరియస్ అయింది. మూడు వారాల్లోగా పరిహారం చెల్లించకపోతే మహారాష్ట్రలో ఉచిత పథకాలను నిలిపి వేయాలంటూ ఆదేశాలిస్తామని హెచ్చరించింది. ఈమేరకు దేశ అత్యున్నత న్యాయస్థానంలోని జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ల బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసింది.

అసలు ఏం జరిగిందంటే..

పూణేకు చెందిన ఓ వ్యక్తి భూమిని రక్షణ శాఖ అవసరాల కోసం మహారాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. ఆ భూమిలో డీఆర్డీవోకు అనుబంధంగా ఉన్న ఆర్మమెంట్ రీసెర్చ్ డెవలప్ మెంట్ ఎస్టాబ్లిష్ మెంట్ ఇన్‌స్టిట్యూట్ కు కేటాయించింది. ఇదంతా జరిగి అరవై ఏళ్లు కావొస్తోంది. అయితే, భూసేకరణ నిబంధనల మేరకు జరగలేదని బాధితుడు ఆరోపిస్తున్నాడు. అంతేకాదు, ఇప్పటికీ ప్రభుత్వం పరిహారం మాత్రం ఇవ్వలేదని చెప్పాడు. దీనిపై కోర్టును ఆశ్రయించగా వడ్డీతో కలిపి బాధితుడికి చెల్లించాలని కోర్టు గతంలోనే ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో ప్రభుత్వం స్పందించి బాధితుడికి రూ.37.42 కోట్ల పరిహారం ఆఫర్ చేసింది. అయితే, పరిహారం ఇవ్వడంలో జరిగిన జాప్యాన్ని ప్రస్తావిస్తూ.. తమకు రూ.317 కోట్లు ఇవ్వాలంటూ బాధితుడు డిమాండ్ చేశాడు. దీనిపై ప్రతిష్టంభన నెలకొంది. ప్రభుత్వం ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేయడంతో బాధితుడు మరోమారు సుప్రీంకోర్టు మెట్లెక్కాడు. తాజాగా ఈ పిటిషన్ విచారించిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం.. బాధితుడికి వెంటనే పరిహారం చెల్లించకపోతే మహారాష్ట్రలో ఉచిత పథకాలు నిలిపేయాలంటూ ఆదేశాలిస్తామని హెచ్చరించింది. దీంతో మహారాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించిన లాయర్ మూడు వారాల గడువు కోరారు. ఈ గడువు మంజూరు చేస్తూ.. ఆ తర్వాత కూడా పరిహారం చెల్లించకుంటే తీవ్ర నిర్ణయం తీసుకుంటామని సుప్రీం బెంచ్ హెచ్చరించింది.

## తెలంగాణలో మరో మూడ్రోజులు వర్షాలు... ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



హైదరాబాద్: తెలంగాణలో మరికొన్నిరోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం నుంచి శనివారం వరకు, శనివారం నుంచి ఆదివారం వరకు తెలంగాణలోని పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని, గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించింది.

## పేదలతో కలిసి భోజనం చేయడం ఎంతో సంతృప్తినిచ్చింది: నారా భువనేశ్వరి



గుడివాడలు: సీఎం చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు నేడు గుడివాడ మున్సిపల్ పార్కులో నెలకొల్పిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. దీనిపై నారా భువనేశ్వరి సోషల్ మీడియాలో స్పందించారు. గుడివాడ మున్సిపల్ పార్కులో చంద్రబాబుతో కలిసి అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నానని ఆమె వెల్లడించారు. అనంతరం తామిద్దరం కలిసి భోజనాలు వడ్డించామని, అంతేకాకుండా, టోకెన్లు తీసుకుని అన్న క్యాంటీన్ లోనే భోజనం చేశామని వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రజలతో కలిసి భోజనం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని నారా భువనేశ్వరి తెలిపారు. "ప్రారంభమైన అన్న క్యాంటీన్లు త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని కోరుకుంటున్నాను. సామాన్యులందరికీ కేవలం 5 రూపాయలకే రుచి, శుచి కలిగిన భోజనం అందుబాటులోకి రావాలి. రాష్ట్రంలో పేదవాళ్లందరికీ ఆహార భద్రత లభించాలి" అని నారా భువనేశ్వరి ఆకాంక్షించారు.

# ఎర్రకోట, గోల్కొండ కోట మీద ఎగిరిన మువ్వన్నెల జెండా!!

## దేశంలో రాష్ట్రంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు!!

## ఎర్రకోటపై ప్రధాని ,గోల్కొండ కోటపై ముఖ్యమంత్రి జెండా ఆవిష్కరణ!!

## దేశంలో వెల్లువిరిసిన భక్తి పరవశం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): భారతదేశ వ్యాప్తంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా దేశ ప్రజలు జరుపుకున్నారు, దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట పైన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11వసారి మువ్వన్నెల జెండా ఎగురవేసి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు, ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ మాట్లాడుతూ 140 కోట్ల మంది దేశ జనాభాలో 40 కోట్ల మంది స్వాతంత్ర రాక కోసం ప్రాణాలు బలితీసుకొని బానిస



సంకెళ్లు తెంచారని వాళ్ల ఫలితమే ఈరోజు దేశవ్యాప్తంగా పండుగ జరుపుకుంటున్నామని అన్నారు, ఎందరో త్యాగదనుల ఫలితంగా ప్రాణాలు త్యాగం చేసిన అసంఖ్యాక స్వాతంత్ర ప్రేమికులకు నివాళులు అర్పించే రోజు అన్నారు, దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఎంతో మంది త్యాగదనులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని ప్రధానమంత్రి రాబోయే 2047 సంవత్సరం నాటికి వికసిత్ భారత్ ద్వారా అభివృద్ధి



చెందిన దేశంగా తయారు చేస్తామని ప్రధానమంత్రి ఎర్రకోటపై తన ప్రసంగంలో పేర్కొన్నారు,అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర రాజధాని హైదరాబాదులో గోల్కొండ కోట పైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రంగుల జెండా ముచ్చటైన జెండాను ఎగరవేసిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో గత ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలన కొనసాగుతుందని ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రంలో పాలన ముందుకు సాగుతుందని ఈ రాష్ట్రం ఆర్థిక స్థితిగతులు క్షీణించిన సందర్భంలో 7 లక్షల కోట్ల రూపాయల అప్పు ఈ రాష్ట్రంపై ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టి సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా పయనిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా అన్నారు,,







ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో ఇప్పటికే రెండు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నామని మిగతా పథకాలను కూడా అమలు చేసి తెలంగాణ ప్రజలకు ప్రజా పాలనను అందిస్తామని దేశానికి అన్నం పెట్టే రైతన్న సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఇప్పటికే రెండు లక్షల రూపాయల రుణమాఫీ పథకంలో దాదాపు 17 లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ చేయడం జరిగిందని మిగిలిన రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మాఫీ చేసుకోవడం తమకు ధన్యంగా ఉందని ఆయనే సందర్భంగా అన్నారు, 31 వేల కోట్ల రూపాయలను పంట రుణమాఫీ చేస్తున్నామని అన్నారు, తొందరలోనే రైతు భరోసా పథకం కూడా అమలు చేస్తామని ఎకరాకు 15వేల రూపాయలు ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసామని అన్నారు,దేశంలో ఆనాడే ప్రధానమంత్రిగా ఉన్న మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ హయాంలోనే సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించారని ఆ తర్వాత దేశ ప్రధాని ఇందిరాగాంధీ ఈ దేశంలోని సాగునీటి ప్రాజెక్టులను విద్యా ప్రాతిపదికన పూర్తి చేయడం వల్లనే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రధానమైన ప్రాజెక్టులు పూర్తి కావడం జరిగిందని రైతాంగానికి త్రాగునీరు సాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు , అంతేకాక పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యానికి దూరమైపోతున్నారని ఈ నేపథ్యంలో ఆరోగ్య శ్రీ పథకంలో గతంలో ఉన్న ఐదు లక్షల రూపాయల సహాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల రూపాయలకు పెంచిందని తద్వారా పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్యం పొందే అవకాశం కల్పించిన ఘనత తమ ప్రభుత్వానికి తక్కిందని అన్నారు,తన సందేశంలో ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల

వివరాలను రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రం సాధించే ప్రగతి అభివృద్ధి గురించి వివరించారు, సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పథకాలు వివరించారు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ పథకం ధన్యమైందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, అంతేకాక ఈ రాష్ట్రానికి 31,000 వేల కోట్ల రూపాయలు పెట్టుబడును ఇతర దేశాల నుంచి వస్తున్నట్లు రాబోయే రోజుల్లో 30 వేల ఉద్యోగాలు వస్తాయని సందర్భంగా ఆయన ఈ సందర్భంగా వుద్ఘాటించారు,రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు వివిధ రాజకీయ పార్టీల రాష్ట్ర కార్యాలయాలు ఎక్కడ చూసినా చిన్నారులతో సహితం వృద్ధులు కూడా జాతిని చాటుకుంటూ స్వతంత్ర హక్కులను ఒక్కసారి గుర్తుచేసుకొని ఆనంద ఉత్సవాలతో పండుగ వాతావరణం

గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక


దేశానికి స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు!!

లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి, రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు, అదేవిధంగా ప్రతి నియోజకవర్గంలో ఆయా శాసనసభ్యులు జాతీయ జెండాలు ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొన్నారు, మారుమూల ప్రాంతాలతో సైతం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరుపుకొని దేశభక్తిని చాటుకున్నారు, ఈ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు,

# మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ ఇస్లామియా ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవం



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో మర్కాజి ఇంతే జామి కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా ఆధ్వర్యంలో గురువారం మెట్ పల్లి పట్టణంలో 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి మర్కజి ఇంత జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం నియోజకవర్గ ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మర్కజి ఇంతేజామీ కమిటీ నాయకులు. మిర్జా అలీ బేగ్ యూసుఫ్ మహమ్మద్ అజారుద్దీన్ మహమ్మద్ అఫ్రోజ్ సాదక్ హుస్సేన్ అబ్దుల్ జావిద్ తమీ్మజ్ సమియోద్దీన్ అబ్దుల్ నయీం సాజిద్, షాకిర్, రాహుఫ్ ఎజాస్ మతిన్ మసూద్ వకీల్ అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి విద్యార్థినులకు నగదు బహుమతి పంపిణీ చేసిన

## లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఫౌండర్, ధరంసోత్ నారాయణ సింగ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా పర్వతగిరి గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ పర్వతగిరి పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆనవాయితీగా చేస్తున్న కార్యక్రమం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థినులకు నగదు బహుమతి నిఘంటువు ట్రస్ట్ చైర్మన్ ధరంసోత్ నారాయణ సింగ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధరంసోత్ నారాయణ సింగ్ మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు హక్కున్న చేర్చుకొని హక్కును చేర్చుకుని వారికి కావలసిన సౌకర్యాలు అందించడమే మా ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. అదేవిధంగా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నామని, తెలియజేస్తూ ఈ పాఠశాలకు అనేకరకాల సేవా కార్యక్రమాల్లో భాగంగా మా ట్రస్టు ద్వారా రెండు లక్షల పైగా పాఠశాల అభివృద్ధిలో భాగంగా మా ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరామ్, పంజాల లింగమూర్తి, స్కూల్ చైర్మన్ మందుల పద్మ, ఉపాధ్యాయులు రవికుమార్, ప్రేమ్ కుమార్, గ్రామస్తులు బోడ విష్ణు, ఐలయ్య, ప్రవీణ్, వెంకన్న, సోమ్లా తండా, బూరుకుంట తండా, లక్ష్మ తండా, పర్వతగిరి ప్రజలు పాల్గొన్నారు.

# ఇస్లావత్ తండాలో ఘనంగా

# 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన

## మాజీ సర్పంచ్ బోడ లక్ష్మణ్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ కార్యాలయం, ఎంపీపీస్ పాఠశాల బిచ్య తండా స్కూల్ లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ బోడ లక్ష్మణ్ నాయక్. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షకీలా అహ్మద్. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోడ లక్ష్మన్ నాయక్ మాట్లాడుతూ ఆనాడు అనేక మంది మహనీయులు దేశం కోసం పోరాడి సాధించిన స్వాతంత్రోద్యమ ఫలాలు అందరికీ అందే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ, దేశ సమైక్యత సమగ్రతకు ముప్పు వాళ్ళు వాటిల్లకుండా ఒక్కరు దేశం కోసం కుల మత ప్రాంతాలకు అతీతంగా దేశ సార్వభౌమాధికారం కోసం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. నేటికీ నా భారత దేశంలో వైద్యం కోసం, విద్య కోసం, అభివృద్ధి కోసం, బతుకు జీవనం కోసం, గుడ్డ గూడు కూడు కోసం, పోరాటం చేస్తూన్నా. నా భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది అని చెప్పే పరిస్థితి లేదు. ఖరీదైన కాళ్లలో వచ్చి తెల్లకథ చొక్కా వేసుకుని ప్రసంగాలు ఇచ్చే రాజకీయ నాయకులకు, అధికారులకు నేటి నా దేశ పరిస్థితి గురించి ఆలోచించాలి. 77 వసంతాలు పూర్తిచేసుకుని 78వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా దేశం కోసం ఆలోచించే నాయకులు ఒక్కరైనా పుట్టాలని ఆకాంక్షిస్తున్నాను. అదేవిదంగా మన గ్రామ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతితంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకమండలి మాజీ సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# ఏపీకి పవర్ ఫుల్ ఐపీఎస్ ఆఫీసర్!!

## ఆంధ్రప్రదేశ్ ఐజి గా ఆర్కే రవి కృష్ణ!!

## వనపర్తి లో ఏఎస్పీగా పనిచేసిన రవి కృష్ణ

నాగర్ కర్నూల్, వనపర్తి (బ్యూరో)(గౌతమ్ న్యూస్): వనపర్తి పోలీస్ సబ్ డివిజన్ ఏఎస్పీగా 2006-2008 ప్రాంతంలో పనిచేసిన ఆర్కే రవికృష్ణ ఐపీఎస్ అధికారి అంచలంచెలుగా పోలీస్ శాఖలో పదోన్నతులు పొందుతూ ప్రమోషన్ పై ఎస్పీ స్థాయి క్యాడర్ నుంచి




ఐజి గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీపై వెళ్లడం విశేషం మొట్టమొదట



పోస్టింగ్ ఆనాడు ఉన్న వనపర్తి పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏఎస్పీగా పనిచేసిన ఆర్కే రవికృష్ణ ఇక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా ఎస్పీగా బదిలీపై వెళ్లారు, అక్కడ కొంతకాలం పనిచేసిన రవి కృష్ణ 2018లో తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్య భద్రత అధికారి ఇంటెలిజెన్స్ బ్యూరోగా పనిచేశారు , 2006 బ్యాచ్కు చెందిన రవికృష్ణ ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం హాయంలో అత్యంత చురుకుగా పనిచేసే చంద్రబాబు గుండెల్లో గూడు కట్టుకున్నాడు, గొప్ప తెలివైన పోలీస్ ఆఫీసర్ గా పనిచేసే అనంతపూర్, కర్నూలు జిల్లాల్లో పెట్రేగిపోతున్న యాక్షన్ కక్షలు హత్యలు రూపుమాపడంలో ఆర్కే రవికృష్ణ పాత్ర కీలకమని చెప్పవచ్చు ఢిల్లీలోని కేంద్ర పోలీస్ సర్వీస్ లో పనిచేస్తున్న రవి కృష్ణ అన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి తన రాష్ట్రానికి తెప్పించుకున్నారు, ఆంధ్ర ప్రదేశ్ లో పోలీస్ ఆర్గనైజింగ్ ఐజిగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తరలు జారీ చేయడం విశేషం, అంతే కదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఫ్యాక్షన్ హత్యలను అరికట్టిన ఆర్కే రవి కృష్ణ ఆంధ్ర ప్రదేశ్లో ప్రసన్న పెట్రేగుతున్న గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం రాష్ట్ర యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ ఐజిగా బాధ్యతలు చెప్పింది, ఆర్కే రవి కృష్ణ రాకతో ఆ రాష్ట్రంలోని పోలీస్ శాఖలో ఒకరకంగా గుండె చిల్లు మనీ విధంగా ఉంటుందని చెప్పవచ్చు ఆ రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఆర్కే రవి కృష్ణ పాత్ర ప్రధానంగా ఉంటుందని అందుచేతనే కేంద్ర సర్వీసుల నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని ఆంధ్రప్రదేశ్ కు తప్పించుకున్నట్లు తెలుస్తుంది, వనపర్తి లో ఎస్పీగా పనిచేసిన రోజు కూడా ఆయన తన మఫ్టీలో ఎవ్వరు ఊహించిన విధంగా తిరుగుతూ అనేక సంచలమైన విషయాలను స్వయంగా పట్టుకున్న చరిత్ర ఉంది, ఇలాంటి ఐపీఎస్ అధికారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తిరిగి రావడం రాష్ట్రంలోని అనేక విషయాలలో మేలు జరుగుతుందని భావన రాష్ట్ర ప్రభుత్వం భావించిందని చెప్పవచ్చు,

# ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ పురపాలక సంఘం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న కాలేజీ ప్రిన్సిపాల్ ఎమ్.లీలా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మహనీయులు మార్గంలో నడవాలని వారిని ఆదర్శంగా తీసుకొని చదువుకోవాలని ప్రతి ఒక్కరు వారి తల్లిదండ్రుల గురువుల పేరు నిలబెట్టే విధంగా చదువుకోవాలని, మంచి ప్రవర్తన కలిగి విద్యార్థులు భావితరాల్లో వారి సేవలు దేశానికి ఉపయోగించాలని, దేశం కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని, బడుగు బలహీన వర్గాలకు చదివే



ఆధారం అని చదువును నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులు మంచి భవిష్యత్తు ముందుకెళ్లాలని ప్రతి ఒక్కరు అబ్దుల్ కలాం, అంబేద్కర్, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ మహనీయుల వారి త్యాగాలు మరువలేనివని, వారిని ఆదర్శంగా తీసుకోని చెప్పారు. అదేవిధంగా మహబూబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఇంద్రానగర్ కాలనీ నందు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

## జాతీయ జెండా ఆవిష్కరించిన అధ్యక్షుడు ఆగ సురేష్.



మెట్పల్లి(గౌతమ్ న్యూస్): ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల మెట్పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ను ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఆగ సురేష్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎందరో అమరుల త్యాగం వలన ఏర్పడ్డ స్వాతంత్ర్య భారత దేశం లో మీడియాకు స్వేచ్ఛ ను ప్రభుత్వాలు హరిస్తున్నాయని మీడియా, పత్రికలు స్వేచ్ఛగా తమ బావలను వ్యక్త పరిచినప్పుడే దేశానికి అసలైన స్వాతంత్ర్యం వచ్చినట్లన్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షుడు దాసం కిషన్, మహ్మద్ అజీమ్, సంయుక్త కార్యదర్శులు కోశాధికారి మసూద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జోరిగే శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ సోహెల్, ఎండి అఫ్రోజ్, మహేందర్, ఏసమేని గణేష్, ముత్యాల రమేష్,బొల్లం రాజు, సమీర్, షాహిద్, మోసిన్ మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



# హరిదాస్ తండా గ్రామపంచాయతీలో ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు........



కురవి (గౌతమ్ న్యూస్): మండలం లోని హరిదాస్ తండా గ్రామపంచాయతీలో ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ కార్యదర్శి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ వీరన్న, మరియు గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధరావత్ రఘు మాట్లాడుతూ ఆగస్టు 15, 1947లో మన భారత మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆ క్షణం ఇప్పటికీ మనకెంతో గర్వకారణం. ఈ మహత్తర సందర్భమే భారత దేశంలో బ్రిటిష్ పాలనకు ముగింపు పలికిందని చెప్పే ఒక సంకేతంగా మారిందన్నారు.. ఈ వేడుకల్లో అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. జైహింద్...

# వరలక్ష్మి వ్రతం కు భక్తులు సిద్ధం!!



## శ్రావణమాసంలో వరలక్ష్మి వ్రతానికి ప్రత్యేకత!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రెండు తెలుగు రాష్ట్రాలలోని మహిళా లోకం రేపు శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలకు మహిళలు సిద్ధమయ్యారు, శ్రావణమాసం లో పౌర్ణమి కంటే ముందు శుక్లపక్షంలో వచ్చే శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా జరుపుకుంటారు, ప్రతి సంవత్సరం తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మహిళలు ఈ వరలక్ష్మి వ్రతాన్ని ప్రత్యేక భక్తిశ్రద్ధల మధ్య జరుపుకోవడం విశేషం, వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి దేవుని మహిళలు నమ్మకంతో పూజలు చేస్తూ కోరిన కోరికలు తీర్చే దేవతగా కోరుకుంటారు, వరలక్ష్మి వ్రతం రోజు పూజలు చేస్తే అష్టలక్ష్మి ఇంటికి చేరుతుందని నమ్మకంతో మహిళలు పూజలు దేవాలయాలలో, తమ తమ సొంత ఇండ్లలో వరలక్ష్మీ వ్రతాలను చేస్తుంటారు, వరలక్ష్మి దేవత విష్ణుమూర్తి భార్య గా పురాణాలు ఇతిహాసాలు తెలుపుతున్నాయి,ఇదే భావించి మహిళలు హిందూ మతం ఆచారం ప్రకారం ఈ పండుగ విశిష్టమైంది, సందర్భంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని ప్రధాన దేవాలయాలలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు, రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాల ముస్తాబయ్యాయి,



# ఘనంగా స్వతంత్ర దినోత్సవంలి



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణంలో మదర్స అధ్యక్షుడు అబ్దుల్ జావీద్ ఆధ్వర్యంలో గురువారం మెట్ పల్లి పట్టణంలో 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి బిస్మిల్లా మస్జీద్ మదర్స ఆధ్వర్యంలో అధ్యక్షుడు అబ్దుల్ జావీద్ చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు జావీద్ మాట్లాడుతూ మన స్వేచ్ఛను గౌరవిద్దాం.. ఉజ్వల భవిష్యత్తుకై కలిసి పనిచేద్దాం.. భారతీయులుగా పుట్టినందుకు గర్విద్దాం.. మెరుగైన దేశాన్ని నిర్మిద్దాం.. ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. కార్యక్రమంలో మస్జీద్ అధ్యక్షులు ఎండీ రావుఫ్ మాజి మార్కాజి అధ్యక్షులు షైక్ వకీల్ ఇజాస్ మాసూద్ హమీద్ జకీర్ మతీన్ సుల్తాన్ సలీం వాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు

# మెట్పల్లి మున్సిపల్ లో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా జగిత్యాల పెరేడ్ గ్రౌండ్స్ లో

## శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సానిటేషన్ ఇంచార్జ్ ముజీబ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణువర్ధన్ రెడ్డి కు ఉత్తమ ప్రశంస పత్రాలు



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): గురువారం రోజు న స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా జగిత్యాల పెరేడ్ గ్రౌండ్స్ లో ప్రభుత్వ విప్ శ్రీ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి మరియు జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ చేతుల మీదుగా మెట్పల్లి మున్సిపల్ లో శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సానిటేషన్ ఇంచార్జ్ ముజీబ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణువర్ధన్ రెడ్డి కు ఉత్తమ ప్రశంస పత్రాలు అందుకోవడం జరిగింది ఉత్తమ ప్రశంస పత్రము రావడానికి సహకరించిన మున్సిపల్ కమిషనర్ టి మోహన్ మున్సిపల్ చైర్పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ పాలకవర్గం కు కృతజ్ఞతలు తెలిపారు ప్రశంస పత్రం తీసుకున్న వీరిద్దరికి పలువురు అభినందించారు



## శంషాబాద్ తొండుపల్లి పదవ వార్డులో పంద్రాగస్టు వేడుకలు





శంషాబాద్ (గౌతమ్ న్యూస్): శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి పదో వార్డు స్థానిక కౌన్సిలర్ వెదిరిపాటి రాణి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు పంద్రాగస్టు సందర్భంగా పదవ వార్డులో అనేక ప్రాంతాల్లో ఆమె జెండావిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ప్రయాణం అపారమైన త్యాగం, ధైర్యం, ఐక్యతతో నిండిన మార్గంలో సాగింది. 1857లో మొదలైన సిపాయిల తిరుగుబాటు నుంచి క్విట్ ఇండియా ఉద్యమం వరకు స్వాతంత్ర్య సమరయోధులు, భారతీయ ప్రజలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినా సరే వారు వెనక్కి తగ్గలేదు. పరాయి పాలన నుండి తమను తాము రక్షించుకోవడానికి ఈ దేశాన్ని స్వేచ్ఛగా మార్చడానికి వారు ఎన్నో కష్టాలు పడ్డారు. త్యాగాలు చేశారు. మన స్వాతంత్ర్య కోసం పోరాడిన ఎంతోమంది ధైర్యవంతుల కారణంగానే మనం ఈనాడు స్వేచ్ఛగా ఉన్నాము. భగత్ సింగ్, రాణీ లక్ష్మీబాయి, సుభాష్ చంద్రబోస్ ఇలా చెప్పుకుంటూ వెళ్తే ఎంతో మంది వీరులు తమ జీవితాలను మన దేశ స్వాతంత్ర్య కోసం అంకితం చేశారు. వారి సంకల్పమే మనకు స్ఫూర్తిని ఇస్తుంది. మన దేశం విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల కలిసిన భూమి. అయినప్పటికీ మనం ఒకే దేశంగా ఐక్యంగా ఉన్నాము. మన ఐక్యతే మన బలం. సుసంపన్నమైన భారతదేశాన్ని నిర్మించడానికి ఈ ఐక్యతను ఇలానే కాపాడుకుందాం. మహాత్మా గాంధీ మనకు అహింసా, సత్యానికి ఉన్న శక్తిని బోధించారు. కాబట్టి అహింసా, సత్యాన్ని వీడకుండా ఉంటామని, న్యాయంగా పనిచేస్తామని మనందరం ప్రతిజ్ఞ చేద్దాం. అలాగే శాంతియుత సమాజాన్ని స్థాపించేందుకు మన వంతు పాత్రను నిర్వర్తించాల్సిన అవసరం కూడా ఉందనీ ఆమె తెలియజేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ




మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం లో 78 వ, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కొమిరెడ్డి కరమ్ చంద్ ఆదేశాల మేరకు కొమిరెడ్డి రాములు సార్ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండ్.రయిస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేయటం జరిగింది. యిట్టి కార్యక్రమం లో, కాంగ్రెస్ పార్టీ నాయకులు , మాజీ ఛైర్మన్ ఎర్రోల హన్మండ్లు, కౌన్సిలర్ యామ రాజయ్య, సింగిల్ విండో ఛైర్మన్ కొమిరెడ్డి తిరుపతి రెడ్డి,సురభి అశోక్,వెలుముల రాంబాబు, అజీమ్ ఖాజా చిదుగు కృష్ణ, బర్ల వంశీ,ధోనోజు వెంకటేష్,బత్తుల ప్రసాద్,ఆకుల రాము,సంఘ గంగాధర్ వంగ వేణు,ఆసిఫ్ ఖాజాకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా స్వతంత్ర దినోత్సవం



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దుబ్బవాడ లోని అల్ హుధా యూత్ ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం నిర్వంచడం జరిగింది ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం ఐక్యత కొరకు ముస్లిం ముఫ్తీ అబూబకర్ గారు మరియు హిందూ పంతులు మదన్ లను ముఖ్య అతిధులుగా ఆహ్వానించి ఐక్యత చాటే విధంగా వారి సంభాషణ చేయబడినది అన్ని మతాలను గౌరవించాలని అందరూ కలిసి మెలిసి ఉండాలని ఒక మంచి విషయం గురించి చెప్పబడింది ఈ కార్యక్రమం నిర్వహించిన మొహమ్మద్ సాదుల్లా (గుల్లు భాయ్)అందరూ ఐక్యత చూపించి మంచి చెడులలో పాలూ పంచుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో అల్ హుధ యూత్ ప్రెసిడెంట్ లీడర్ అబ్దుల్ అలీం వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ షాబుద్దీన్, షేజెబ్,ఇమ్రాజ్,అద్నాన్, రోహిత్,ఫైసల్, సూఫీయాన్,,గంగాధర్,శ్రీనివాస్, గజం రవి,కిరణ్,రాజేష్,చిన్న, రమేష్ బ్లడ్ గ్రూప్ ఆర్గనైజర్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## నూర్ బాషా సంఘం అధ్యక్షుడికి సన్మానం



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): నూర్ బాషా (ముస్లీం) సంఘం ఎన్నికల్లో అబ్దుల్ రబ్ విజయం సాధించగా గురువారం 9వ వార్డులో ఎంఐఎం 9వ వార్డు ఇంచార్జ్ చాంద్ అబ్దుల్ రబ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో , ఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ అఖిల్ ఖాజా అజీమ్, షకీల్, అలీమ్, ఫెరోస్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు

## శివ పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేక వెలవెలబోతున్న ప్రభుత్వ ఆసుపత్రి.....



నర్సాపూర్(గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా కార్యక్రమం అయిపోయిన తర్వాత విధి నిర్వహించకుండా ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. అక్కడ వచ్చిన రోగులు అక్కడ ఉన్న నర్సును వైద్యం చేయమని కోరగా ఆమె నేను గోలీలు మాత్రమే ఇస్తాను ఇంజక్షన్లు ఇవ్వను అని స్థానిక రోగులకు చెప్పగా వారు ఎప్పుడు వచ్చినా సరే ఇలాగే చేస్తారు అసలు వైద్యులు ఉండరు అని నర్స్ తో వాగ్వాదానికి దిగారు.. పేద ప్రజలు ఏదైనా రోగం వస్తే ప్రవేట్ ఆసుపత్రికి వెలలేక గవర్నమెంట్ వస్తే ఇక్కడ వైద్యులు అందుబాటులో ఉండరు పేద ప్రజలు ప్రభుత్వాసుకి కాకుండా ఎక్కడికి వెళ్తారు వైద్యులు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి కదా అని విలేకరులతో వారి సమస్యను చెప్పారు ఈ విషయం పై అధికారులు చర్యలు తీసుకొని వ్యాధులు ఉండేలా చూడాలని రోగులు కోరారు

# వనపర్తిలో వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు!!

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎగరవేసిన ఎమ్మెల్యే!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లాలోని వివిధ గ్రామాలలో పట్టణాలలో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా



జరుపుకున్నారు, వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి మూడు రంగుల జెండా ఎగరవేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర షెడ్యూల్ కులాల కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ చైర్మన్ ఎన్ ప్రీతం హాజరయ్యారు, తెలంగాణ రాష్ట్ర చైర్పర్సన్ రాష్ట్ర షెడ్యూల్ కులాల కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) ప్రీతం వనపర్తి నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా వచ్చిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వారికి పూల బొక్కేను ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది,కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్ పర్సన్ ప్రీతం కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించి



ఘనంగా స్వాగతం పలకడం జరిగింది, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జాతీయ జెండా ఎగరవేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాల్గొన్నారు, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ పట్టణ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి అనుబంధాల సంఘాల నాయకులు అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, అదేవిధంగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న జాతీయ జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహానుభావులకు నివాళులు అర్పించారు, అంతేకాక జిల్లా కేంద్రంలోని బిజెపి, సిపిఐ, సిపిఎం, పార్టీల కార్యాలయాలతో పాటు వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో కళాశాలలో కార్యాలయాలలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కుల మతాలకతీతంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు,

### టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమితి కార్యాలయం ముందు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ ప్రతాకాని ఎగరవేశారు, ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన మహా నాయకులను ఎప్పటికీ మర్చిపోరని వాళ్ళ పుణ్యపరితమే ఈరోజు భారతదేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాది వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలస రమేష్ గౌడ్ భారత రాష్ట్ర సమితి వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి టిఆర్ఎస్ పార్టీకి చెందిన జిల్లాలోని వివిధ మండలాలు గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు,

### నాగర్ కర్నూల్ లో ,,,,,

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు, తెల్లవారుజామున 4 గంటల నుంచి వివిధ పాఠశాలలు కళాశాలలో విద్యార్థులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రభాతబేరి చేపట్టి జాతీయ గీతాలను ఆలపించారు, అనంతరం జిల్లా కలెక్టర్ జెండాను జాతీయ జెండాను ఎగరవేశారు, అదేవిధంగా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి



శ్రీనివాస్ యాదవ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కనకయ్య గౌడ్, ఎస్సై గోవర్ధన్, తాడూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహేష్ గౌడ్, పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై సతీష్ తోపాటు కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గం ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు జాతీయ జెండాను ఎగరవేశారు,

# అమరవీరుల త్యాగాలను మరవొద్దు

## విద్రోహ పాత్ర పోషించిన వారే దేశాన్ని పాలించడం దురదుష్టకరం. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : స్వతంత్ర భారతావని కోసం ఎంతో మంది ప్రాణార్పణ చేశారని, వారి త్యాగాలను ఎప్పటికి మరవొద్దని, వారి పోరాటస్ఫూర్తిని కొనసాగించాల్సిన భాద్యత ప్రతిఒక్కరిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, సిపిఐ జిల్లా కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాలు, ఆటో, హమలీ, భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు, కార్మిక క్షేత్రాలు, పలు బస్తీలు, గ్రామాల్లో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో కూనంనేని మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో బిజెపి మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ఏ విద్రోహ పాత్ర అని, అలాంటివారే నేడు దేశాన్ని పాటించడం దురదుష్టకరమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదని, వారి త్యాగం అసమానమైనదని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నప్పటికి వాటి ఫలితాలు పేదల దరి చేరలేదన్నారు. దేశ సంపద మొత్తం 70మంది చేతుల్లోనే ఉందని, దీని వల్లనే దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, స్వాతంత్ర్య భారతంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఆర్థిక, సమాజిక అసమానతలు, కులమతాల



విద్వేశాలులను దేశం నుంచి తరిమివేసినప్పుడే నాటి స్వాతంత్ర్య పోరాట వీరులు, అమరులకు ఘనమైన నివాళులర్పించిన వారమవుతామనిఅందుకోసం అన్ని వర్గాల ప్రజలు తమవంతు కర్తవ్యాన్ని పోషించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాటి పోరాట స్ఫూర్తితో కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, భూక్య శ్రీనివాస్, కె.రత్నకుమారి, ఎస్ కె. ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ళ శ్రీనివాస్, కౌన్సిలర్లు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణచారి, యాద్ర మహేష్, పోగుల కోటేశ్వర్రావు, నర్సింహా, జకరయ్య, గుత్తుల శ్రీనివాస్, షాహీన్, విజయకుమారి, షమీమ్, మిర్యాల రాము, సత్తి తదితరులు పాల్గొన్నారు.

# రామవరం అంబేద్కర్ భవన్లో ఘనంగా 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొయ్యడ వెంకన్న, బరిగెల భూపేష్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం పట్టణ అంబేద్కర్ భవన్ నందు మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 78 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగల భూపేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి 1947, ఆగస్టు 15న అప్పటి బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటెన్ పండిట్ జవహర్లాల్ నెహ్రూ కి రాజ దండనం అందజేశారని , ఆ తర్వాత బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో డ్రాఫ్ట్ కమిటీకి చైర్మన్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నియమించగా అయినా ప్రపంచంలోనే అతిపెద్ద లికిత పూర్వక భారత రాజ్యాంగ పుస్తకాన్ని రచించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. ఆ రాజ్యాంగ పుస్తకాన్ని అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ కి 1949, నవంబర్ 26న ఇవ్వడం జరిగింది ఆ తర్వాత భారత ప్రభుత్వం జనవరి 26, 1950 నుండి భారత గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న అధ్యక్షత వహించగా తొలుత సంగం సీనియర్ నాయకులు జంగం కృష్ణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు.



అనంతరం రిటైర్డ్ ప్రభుత్వ ప్రిన్సిపాల్ తిప్పారపు రాయలింగు జెండాను ఆవిష్కరించారు. మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ , జిల్లా నాయకులు సావటి స్వామి, బొంకూరి పోశం, కొత్తూరు మదనయ్య, మాటేటి గోపాల్, గంటాడి కోటేశ్వరరావు, కాంపెల్లి దుర్గయ్య, ఇండిగపెల్లి శంకర్, తిప్పారపు ఎల్లయ్య, ఓడ్డూరి హరిబాబు, బరిగెల స్వామి,మాటేటి అంజయ్య, సూదనాల రమేష్, మన్నెంపెల్లి మోహన్,చెరుపల్లి కోటేశ్వరరావు, మల్లారపు కొమరయ్య, సామర్ల సారయ్య,ఇల్లందుల పోచయ్య, టంగుటూరి భీమయ్య, కె. నర్సయ్య, నమిళ్ళ శేఖర్ , కృష్ణ, టి. యశ్వంత్, టి. జస్వంత్, పెయ్యల రంగారావు,పాటి మోహన్,షేక్ నాగుల్ మీరా, గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో బ్యాంక్ ఉద్యోగికి గాయాలు



టేకులపల్లి మన భద్రాద్రి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి ఎస్ బి ఐ బ్యాంకు లో ఔట్సోర్సింగ్ ఉద్యోగి గా పనిచేస్తున్న కేలోత్ నరేష్ వయస్సు 26 జాతీయ ఎగురవేసే కార్యక్రమం బ్యాంకు స్లాబ్ పై పెట్టడంతో జెండాను స్లాబ్ మీది కి తీసుకువెళ్లే క్రమంలో జాతీయ జెండాకు ఉన్న ఇనుప పైపు 33 /11 కె.వి హై టెన్షన్ వైరుకు పైపు తలిగి విద్యుత్ షాకుకు గురయ్యాడు దీంతో అక్కడి కక్కడే స్పృహ కోల్పోయి ఒళ్ళు అంతా ఖాళీ గాయాలు పాలయ్యాడు వెను వెంటనే గమనించి తోటి సిబ్బంది చికిత్స నిమిత్తం హుటా హుటిన కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు ప్రస్తుతం నరేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.



## డైనమిక్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ ఆట సామాగ్రి పంపిణి



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట్: స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ ఆట సామాగ్రి అందజేత... శివంపేట్ మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్యాడ్స్, నోట్బుక్స్, పలకలు, పెన్నులు, పెన్సిల్స్, వాలీబాల్, రింగులు, డైనమిక్ యూత్ తరపున సభ్యులు బొడ్డు సురేష్, ముద్దగల నవీన్ కుమార్, పూస బాబు, ముద్దగల ప్రశాంత్, ముద్దగల బాలేష్, వనపర్తి సాయికిరణ్, వనపర్తి వినోద్, ఎంపటి ప్రవీణ్, నీరుడి శ్రీకాంత్, ముద్దగల రాము, అప్పగిరి సాయి, జెల్ల హనుమంత్,ఇవ్వడం జరిగింది.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన

## కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ వారి కార్యాలయములో ఎం. షాలేం రాజు జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా ఉదయం 8.45 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగినది. ఈ కార్యక్రమములో ఎం. షాలేం రాజు జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా ప్రసంగించినారు అనంతరము కొత్తగూడెం ఏరియా లోని ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, సిఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఎ. ఉపేందర్ బాబు,78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొత్తగూడెం ఏరియా ప్రధాన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగముగా ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ లో ఉదయం 9.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగినది. అనంతరం ఎస్-పిసి, ప్రైవేట్ సెక్యూరిటి గార్డ్స్ వివిధ పాట శాలల విద్యార్థుల కవాతును గౌరవ ముఖ్య అతిది శ్రీ ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా గారు స్వీకరించారు. తదుపరి ముఖ్య అతిది శ్రీ ఎం. షాలేం రాజు గారు ఉద్యోగులను అందరినీ ఉద్దేశించి తమ సందేశాన్ని ఇచ్చినారు. అనంతరం కొత్తగూడెం ఏరియా లో వివిధ గనుల్లో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన 8 మంది ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. అలాగే ఎస్%ఒ%పిసి డిపార్ట్మెంట్ వారికి కమండేషన్ సర్టిఫికేట్ / ప్రశంసా పత్రాలను అందజేసినారు. తదుపరి పాటశాలల విద్యార్థి విద్యార్థులతో దేశ భక్తికి సంభధించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలను మరియు పిరమిడ్



ఫార్మేషన్ లను ప్రదర్శించి ఆహుతులందరిని అలరించినారు. చివరిగా పాటశాలల ప్రధానోపాధ్యాలు మరియు ఈ వేడుకలను విజయాల్లో బాగస్థులైన సంభాధిత డిపార్ట్మెంట్ వారిని మెమొంటో లను బహుకరించినారు. చివరగా ఎం. శ్రవణ్ కుమార్, డివైపిఎం వందన సమర్పణతో ఈ కార్యక్రమము ముగిసినది. ఈ కార్యక్రమములో ఎం. షాలేం రాజు జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు శ్రీమతి జి మధుర వాణి ఎం. షాలేం రాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జక్కుల గట్టయ్య, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, సిఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఎ. ఉపేందర్ బాబు, ఎస్.ఓ. టు జి.ఎం. జివి కోటి రెడ్డి, ఏ.జి.ఎం. (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఏజెంట్ బి. రవీందర్, డిజిఎం(పర్సనల్) బి. శివ కేశవ రావు డిజిఎం (ఐఈడిర) ఎన్. యోహన్, మేనేజర్ ఎన్విరాల్మెంట్, టి. సత్యనారాయణ, మెడికల్ సూపర్డెంట్., పరశురాములు, డివైపిఎం ఎం. శ్రావణ్ కుమార్, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి. శ్రీనివాస రావు సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి, జి. సంఘమిత్ర, కే. దేవదాస్, డి విజయ సందీప్, సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ తౌర్య నాయక్, ఎం శ్రీనివాస్ మరియు యూనియన్ ప్రతినిధులు, ఇతర అధికారులు, ఉద్యోగులు మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు. భారత జాతి పిత మోహన్దాస్ కరంచంద్ గాంధీ సారధ్యంలో భారతదేశం ఆగష్టు 15, 1947న బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిందని, స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వతంత్ర భారతాన్ని పరిరక్షించుకొనుట మనందరి బాధ్యత అని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేశం నలుమూలల 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. 1.మన దేశం ఏటేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ తన ప్రతిభను మరింత మెరుగుపరుచుకుంటూ ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అగ్ర దేశాల సరసన నిలిచిందని అన్నారు. 2.డిమండ్ కి తగిన విధంగా ఇంధన అవసరాలను తీరుస్తూ విద్యుత్తుతో పాటు మరిన్ని అనుబంధ సంస్థలకు అవకాశాలను కల్పిస్తున్న సంస్థ మన బొగ్గు పరిశ్రమ.136సంవత్సరాల చరిత్ర కలిగిన మన సింగరేణి సంస్థ దక్షిణ భారత దేశం లోని ఇంధన అవసరాలను తీరుస్తున్న అతి పెద్ద బొగ్గు పరిశ్రమ అని అన్నారు. 3.బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా పవర్ ఉత్పాదనలో కూడా మన సంస్థ ముందుకు సాగుతున్నందుకు సంతోషముగా ఉన్నది. అన్ని ఏరియాలలో సోలార్ ప్లాంట్లను వేగవంతముగా నిర్మాణం చేపట్టటం జరుగుతుందన్నారు. 4.సంస్థ అభివృద్ధికి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని రక్షణ మరియు నాణ్యతతో కూడిన బొగ్గును వినియోగుదరులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు తమ విధులను సమర్ధవంతంగా, సక్రమంగా రక్షణతో నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయవలసి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. 5.2023-24 సంవత్సరానికి కొత్తగూడెం ఏరియాకి నిర్దేశించిన లక్ష్యం 149.50 లక్షల టన్నులకు గాను నేటి వరకు (13.08.2024) సాధించవలసిన లక్ష్యం 48.94 లక్షల టన్నులకు గాను 93% శాతంతో 45.36 లక్షల టన్నులు ఉత్పత్తి సాధించటం జరిగిందన్నారు. 6.ఈ ఆర్థిక సంవత్సరంలో తేది 13.08.2024 వరకు 1236 రేకుల ద్వారా 53.14 లక్షల టన్నులు బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. 7.జికేఓసిని మూసివేస్తున్నందున, కొత్తగూడెం ఏరియా విస్తరణలో భాగముగా ప్రస్తుతము ఉన్న వికే-7 భూగర్భ గనిని వి.కె ఓపెన్ కాస్ట్ గా త్వరలో ప్రారంభించబోతున్నామన్నారు. 8.కొత్తగూడెం ఏరియాలో తేదీ 13.08.2024 వరకు 37 మెగావాట్ల సోలార్ ప్లాంట్ నుండి 160.63 మిలియన్ యూనిట్లు మరియు 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ నుండి 6.51 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయటం జరిగింది. ఇంతేకాకుండా ఇంకా కొత్తగూడెం ఏరియాలో 22.5 MW సోలార్ ప్లాంట్ నిర్మాణ పనులు అక్టోబర్, 2024 నాటికి పూర్తయ్యే అవకాశం కలదు. అలాగే సత్తుపల్లిలో 32.5 MW సోలార్ ప్లాంట్ టెండర్ ప్రక్రియ ప్రారంభమయినదని అన్నారు. 9.2.5 కోట్లతో GKOC నందు ఎకో పార్క్ ను ఎన్విరాన్ మెంటల్ క్లియరెన్స్ రెమిడిఏషన్ ప్లాన్ లో భాగంగా నిర్మించటం జరిగిందన్నారు. 10.2023-2024 ఆర్థిక సంవత్సరానికి కొత్తగూడెం ఏరియా నుండి సి.ఎస్.ఆర్ బడ్జెట్ 2 కోట్లను రూరల్ డెవలప్మెంట్ పనుల కోసం కేటాయించగా, అందులో ఇప్పటికే 60లక్షలను ఖమ్మం కలెక్టర్ గారికి డిపాజిట్ చేయడం జరిగింది. అంతేకాకుండా సత్తుపల్లి లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను 2 కోట్లు వెచ్చించి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అలాగే సత్తుపల్లి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 75 లక్షలు మంజూరు చేయడమైనది. కొత్తగూడెం ఏరియా లో 60 లక్షలతో గౌతంపూర్ కమ్యూనిటీ హాల్, రామవరం కమ్యూనిటీ హాల్, రుద్రంపూర్ సి.ఇ.ఆర్ క్లబ్ మరియు డిస్పెన్సరీలను ఆధునికరించడం జరిగిందని అన్నారు . మరియు సత్తుపల్లి లోని అయ్యంగారి పేటలో షటిల్ కోర్ట్, సి.ఇ.ఆర్ క్లబ్ లకు ప్రతిపాదనలు పంపటం జరిగిందని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగూడెం ఏరియాకు 2 కోట్ల సి.ఎస్.ఆర్ బడ్జెట్ ను కేటాయించడం జరిగిందని అన్నారు. 11.ఇవే కాకుండా 2019-20, 2020-21 మరియు 2021-22 ఆర్థిక సంవత్సరాలలోని సి.ఎస్.ఆర్ బడ్జెట్ లో మిగిలిన 60లక్షలను సత్తుపల్లి ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలలో అభివృద్ధి పనులకు వినియోగించడం జరుగుతుందని అన్నారు. 12.50 లక్షలతో ప్రగతివనం నందు ఫెన్సింగ్, కర్బో వాల్స్, మరియు పాత్ వేస్ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని అన్నారు. 13.కొత్తగూడెం ఏరియాలో 3ఇంక్లైన్ బంగ్లాస్ మరియు సత్తుపల్లిలలో సుమారు 130 కోట్లతో 164 ఆఫీసర్ క్వార్టర్ లను మరియు 270 ఎన్.సి.డబ్ల్యూ.ఎ క్వార్టర్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతుందన్నారు. 14.2018 నుండి నేటి వరకు డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కల్పనలో భాగంగా కొత్తగూడెం ఏరియాలో 777 మంది మెడికల్ ఈ వ్యాలిడేషన్/మరణించిన ఉద్యోగుల వారసులలో 554 మంది వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు జారీ చేయడం జరిగింది. మరియు 64 మందికి ఏక మొత్తం (ఎల్.ఎస్.పి) ఇవ్వటం జరిగినదని అన్నారు. 15.హౌస్ బిల్డింగ్ లోన్ ఇంట్రస్ట్ రీయింబర్స్మెంట్ పథకం లో భాగంగా కొత్తగూడెం ఏరియాలో దాదాపు 291ధరఖాస్తులకు గాను 230 ఉద్యోగులకు ఇంట్రస్ట్ రీయింబర్స్మెంట్ చేయడం జరిగినది, మిగిలినవి ఆగస్ట్ నెల జీతంతో చెల్లించబడునని అన్నారు. 16.కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ పథకంలో భాగంగా కొత్తగూడెం ఏరియా లో దాదాపు 2660 మంది విశ్రాంత కార్మికులు ఈ పథకానికి ధరఖాస్తు చేసుకున్నారు. ధరఖాస్తు చేసుకున్న కార్మికులకు దాదాపుగా 2655 మెడికల్ కార్డ్ లు జారీ చేయడం జరిగిందని అన్నారు. 17.సి.ఎం.పి.ఎఫ్, గ్రాట్యుటీ మరియు ఇతర టర్మినల్ బెనిఫిట్స్ వీలైనంత త్వరగా సెటిల్ అవ్వటానికి అన్నీ చర్యలు తీసుకున్నామని, అంతే కాకుండ సి.ఎం.పి.ఎఫ్ చేసే ప్రక్రియను ఆన్లైన్ చేపట్టుట వలన మరింత త్వరగా సెటిల్ అయ్యే అవకాశం ఉందని అన్నారు. 18.జనరల్ మేనేజర్ నూతన భవన సముదాయ నిర్మాణ పనులు, జేవిఆర్ ఓసి మరియు కిస్టారం ఓసి కార్మికుల సౌకర్యార్థంగా సత్తుపల్లి యందు వేగంగా జరుగుచున్నాయి మరియు కొత్తగూడెం లో పనిచేయు కార్మికుల కొరకు 3 ఇంక్లైన్ మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు జనరల్ మేనేజర్ కార్యలయము పూర్తి కావచ్చింది, దీనిని త్వరలోనే ప్రారంభించబోతున్నామన్నారు. సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సింగరేణి సేవా సంస్థ ద్వారా రామవరం, రుద్రంపూర్, గౌతంపుర్ మరియు సత్తుపల్లి ప్రాంతాలలో కార్మికవాడలలో, స్వయం ఉపాధి కల్పన కొరకు గృహిణులకు మరియు యువతులకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్సులలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం కొరకు దరఖాస్తులను కోరడమైనదని అన్నారు.

## రామవరం అంబేద్కర్ భవన్లో ఘనంగా 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

### మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొయ్యడ వెంకన్న, బరిగెల భూపేష్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం పట్టణ అంబేద్కర్ భవన్ నందు మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 78 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బరిగల భూపేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి 1947, ఆగష్టు 15న అప్పటి బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటెన్ పండిట్ జవహర్లాల్ నెహ్రూ కి రాజ దండనం అందజేశారని , ఆ తర్వాత బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో డ్రాఫ్ట్ కమిటీకి చైర్మన్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నియమించగా అయినా ప్రపంచంలోనే అతిపెద్ద లికిత పూర్వక భారత రాజ్యాంగ పుస్తకాన్ని రచించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. ఆ రాజ్యాంగ పుస్తకాన్ని అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ కి 1949, నవంబర్ 26న ఇవ్వడం జరిగింది ఆ తర్వాత భారత ప్రభుత్వం జనవరి 26, 1950 నుండి భారత గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న అధ్యక్షత వహించగా తొలుత సంగం సీనియర్ నాయకులు జంగం కృష్ణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం రిటైర్డ్ ప్రభుత్వ ప్రిన్సిపాల్ తిప్పారపు రాయలింగు జెండాను ఆవిష్కరించారు. మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ , జిల్లా నాయకులు సావటి స్వామి, బొంకూరి పోశం, కొత్తూరు మదనయ్య, మాటేటి గోపాల్, గంటాడి కోటేశ్వరరావు, కాంపెల్లి దుర్గయ్య, ఇండిగపెల్లి శంకర్, తిప్పారపు ఎల్లయ్య, ఓద్దూరి హరిబాబు, బరిగెల స్వామి,మాటేటి అంజయ్య, సూదనాల రమేష్, మన్నెంపెల్లి మోహన్,చెరుపల్లి కోటేశ్వరరావు, మల్లారపు కొమరయ్య, సామర్ల సారయ్య,ఇల్లందుల పోచయ్య, టంగుటూరి భీమయ్య, కె. నర్సయ్య, నమిళ్ళ శేఖర్ , కృష్ణ, టి. యశ్వంత్, టి. జస్వంత్, పెయ్యల రంగారావు,పాటి మోహన్,షేక్ నాగుల్ మీరా, గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తిని సన్మానించిన

### సింగరేణి కార్పొరేట్ జనరల్ మేనేజర్ (సివిల్ )టి.సూర్యనారాయణ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ నందు జనరల్ మేనేజర్ (సివిల్) టి. సూర్యనారాయణ సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కొత్తగూడెం కార్పొరేట్ ఆఫీస్ కు ముఖ్య అతిథిగా విచ్చేసినారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగం అనంతరం వృత్తిలో ఉత్తమ నైపుణ్యం విధేయత మరియు అంకిత భావం కలిగిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి రమణ మూర్తి నీ ప్రశంస పత్రంతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం సివిల్ సూర్యనారాయణ తో పాటు పి రాజశేఖర్ డివైజిఎం సివిల్, ఆర్ సతీష్ బాబు డివైజియం సివిల్ జి. సూర్యనారాయణ అధికారులు మరియు యూనియన్ నాయకులు జె.రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం..

### 78వ స్వాతంత్ర దినోత్సవన్ని ఘనంగా జరుపుకుంటున్నాము...

### స్వాతంత్ర ఉద్యమంలో ముస్లింల పాత్ర కీలకం...

### మదర్సా ఏ అరేబియా ఇందాదులాలుమ్ అరేబిక్ స్కూల్ ఘనంగా వేడుకలు.




మరిపెడ **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోనీ బాలుర అరేబిక్ స్కూల్ మదర్స ఏ అరేబియా ఇందాదులాలుమ్ అరేబిక్ స్కూల్లో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అరేబిక్ స్కూల్ ప్రధానో పాధ్యాయులు మొహమ్మద్ బది ఉజ్జమా నొమని మాట్లాడుతూ భారతదేశంలో 1601 బ్రిటిష్ వారు వ్యాపారం నిమిత్తం వచ్చి ,



దేశంలో తమ సామ్రాజ్య న్ని విస్తరింప చేసుకొని 200 సంవత్సరాలు పరిపాలన చేశారాని తెలిపారు. తమ సామ్రాజ్య విస్తరణ లొ భాగంగా దేశాన్ని దోచుకోవడం జరిగిందాన్ని, వారి నుండి దేశాన్ని రక్షించడం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను దేశం కోసం త్యాగం చేశారని,అందులో టిప్పు సుల్తాన్ బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా పోరాటం చేశారని, టిప్పు సుల్తాన్ చేసిన పోరాటంతో మొదలైన ఉద్యమం ఎందరో త్యాగ మూర్తుల త్యాగ ఫలితమే ఈ రోజు స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలియజేశారు. 16వ దశకంలో ప్రారంభంమైన ఉద్యమం 1947 ఆగష్టు 14తేదీ వరుకు నడిచిందని, ఎన్నో ఉద్యమాల పోరాట ఫలితమే ఈ రోజు దేశంలోని అన్ని కుల మతాలకు అతీతంగా ఈ గొప్ప వేడుకను నిర్వహించడం దేశ ప్రజలమైన మనకు గర్వంగా ఉందని తెలియజేశారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరుకు గొప్ప పండుగ నిర్వహించడం, త్యాగ మూర్తులను స్మరించుకోవడం చాలా ఆనంద ఉద్వేగభారీతమని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరుకు భారత దేశ ఓనిత్యాన్ని, గొప్పతన్ని ప్రపంచనికి తెలిసే విదంగా ఈ వేడుకను జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిధులుగా కేకే ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేతలు షైక్ ఖలీల్ సోదరులు, షైక్ రహ్మతుల్లాహ, షైక్. ఖాదర్,జామ మజీద్ కమిటీ సదర్ షైక్. రాజ్జబ్ అలీ, జానిమియా,



షైక్. యాకుబ్ జానీ, రిటైర్డ్ ఏస్ఐ మొహమ్మద్ అబ్జాల్, సయ్యద్ లతీఫ్, షైక్. మక్సుద్, జామ మజీద్ యూత్ అధ్యక్షులు మొహమ్మద్ సబ్దార్, యూత్ ప్రధాన కార్యదర్శి సయ్యద్. షా నవాజ్ కేకే ఇన్ఫ్రాస్ట్రక్చర్ సభ్యులు షైక్ వసీమ్, షైక్. అక్రమ్, మొహమ్మద్. వాజీద్, మొహమ్మద్ ముక్తార్ అహ్మద్, మొహమ్మద్ సుభాని, మొహమ్మద్ గౌస్, మొహమ్మద్ షబ్బీర్ ఖురేషి, షైక్. రహీం,అరేబిక్ స్కూల్ ఉపాధ్యాయూలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## నోట్ బుక్స్ పంపిణీ..



మెట్‌పల్లి **(గౌతమ్ న్యూస్):** పట్టణం లోని ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సయ్యద్ ఫహీం, జనరల్ సెక్రటరీ భీమనాతి విజయ్ కుమార్, శంషు, మడవేని శ్రీనివాస్, అజారి మహేందర్ ,ఇబ్రహీం,మజీద్,అన్ను, మహేందర్, ముసద్దిక్ ,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంఎల్ఏ



తాండూర్**(గౌతమ్ న్యూస్):** పెద్దముల్ మండల్ గురువారం మంబాపూర్ లో మా (నాగేందర్)ఇంటికి వచ్చిన తాండూర్ మాజీ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి గత వారం రోజుల క్రితం మా నాన్న పల్లే నర్సయ్య మరణించడం జరిగింది మా కుటుంబాన్ని పరామర్శించడానికి మాజీ ఎంఎల్ఏ వచ్చారు కావున గ్రూపులో ఉన్న ప్రతి ఒక్క పాత్రికేయ అన్న లకు నమస్కారాలు అందరూ న్యూస్ కవర్ చేయగలరని నా యొక్క మనవి మీ విధేయుడిని .

## శివంపేట్ తాహశిల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

### తహసిల్దార్ శ్రీనివాస్ చారి, మరియు ఉద్యోగులు, మండల రాజకీయ నాయకులు



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** శివంపేట మండల కేంద్రంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక తాసిల్దార్ వారి కార్యాలయంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . మొదటగా స్థానిక తాసిల్దారు శ్రీనివాస్ చారి కి పోలిస్ శాఖ అధికారులు గౌరవ వందనం అందజేశారు తర్వాత జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ సీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ,సుదర్శన్ ,బాసంపల్లి శ్రీనివాస్, వారాల గణేష్, కమలయ్య గారి సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## జైరాం తాండల్లో ఘనంగా 78 వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం



తాండూర్**(గౌతమ్ న్యూస్):** నియోజకవర్గంలోని పెద్దేముల్ మండలం లోని తట్టేపల్లి, బాయిమిది తాండ, ఎర్రగడ్డ తాండ, జైరాం తాండల్లో 78 వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నృత్యం చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. బ్రిటిష్ విముక్తికి గుర్తుగా జరుపుకునే స్వేచ్ఛయూత పండుగ అని విద్యార్థులు కొనియాడారు. సాంప్రదాయ వేసాధారణ తో ప్రత్యేకంగా నిలిచారు.

## కన్నుల పండుగ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మహాముత్తారం (గౌతమ్ న్యూస్): మండలంలోని మహా ముత్తారం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహా ముత్తారం పోలీస్ స్టేషన్ లో త్రివర్ణ పథకాన్ని ఎస్ ఐ మహేందర్ కుమార్ జాతీయజెండా ఎగురవేశారు.ఈసందర్భంగా జాతీయ గీతాన్ని పాడుతూ జెండా వందనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు మహ ముత్తారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ డి శ్రీనివాస్ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది జెండా వందనం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కర్ జూనియర్ అసిస్టెంట్ మధుకర్ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు. మహా ముత్తారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు హాస్పటల్లో గ్రామపంచాయతీ సిబ్బంది ప్రైవేట్ పాఠశాలల్లో పాల్గొని జెండా వందనం నిర్వహించిన అనంతరం ఆటలు ఆడి గెలిచిన వారికి నోట్ బుక్కులు ప్రైజులు పంపిణీ చేసినారు.

## ఉత్తమ సేవా అవార్డు గ్రహీత పైలట్



నర్సంపేట(గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ లోని ఖానాపురం పీహెచ్ సీలో లో ఎమర్జెన్సీ గ్రీన్ హెల్త్ సర్వీస్102 అంబులెన్స్ పైలెట్ ముత్తోజిపేట నివాసి సామల మధు ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. గత ఆరు సంవత్సరాలుగా సమయస్ఫూర్తితో గర్భిణీ స్త్రీలకు మెరుగైన సర్వీస్ ఇచ్చినందున ఆగస్టు 15, 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వరంగల్ యందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా కలెక్టర్ శారదా దేవి చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా 102 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని గర్భిణీ స్త్రీలకు మంచి సర్వీస్ ఇస్తూ ప్రభుత్వానికి,ప్రజలకి అలాగే సంస్థకు మంచి పేరు తీసుకువస్తూ ఇలాంటి ప్రశంస పత్రాలు 102 ఉద్యోగులు మరెన్నో అభివృద్ధి స్థాయిలు పొందాలని అభినందించడం జరిగింది.

## అధికారుల నిర్లక్ష్యంతో జాతీయ జెండాకు అవమానం



మహబూబాబాద్(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ఎంపీడీఓ కార్యాల యంలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. 78 వ స్వాతం త్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక స్పెషల్ ఆఫీసర్ మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో జెండా ఎగురవే సేందుకు సిద్ధమయ్యారు అధికారులు. జాతీయ జెండా పైకి వెళ్ళాక ముడి ఎంతకు రాకపోవటం తో బలంగా లాగారు. దీంతో జాతీయ జెండాకు ఉన్న ముడి వీడి జెండా ఆవి ష్కరణ జరిగింది. కాగా వెంటనే తాడు వదిలే యటంతో జాతీయ జెండా పై నుంచి జారి నేరుగా స్పెష ల్ ఆఫీసర్ కాళ్లపై పడిపో యింది. దీనితో వెంటనే పక్కనే ఉన్న సిబ్బంది లాగి మళ్ళీ పైకి ఎగురవేశారు.

## జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాకు అవమానం



సూర్యాపేట(గౌతమ్ న్యూస్): సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో జాతీయ జెండాకు అవమానం ఎదురైంది..జిల్లా కలెక్టరే ఏకంగా జెండాను తలకిందులుగా ఎగరేశారు. 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో జెండా ఎగరే సేందుకు సిద్ధమయ్యారు. జాతీయ జెండా పైకి వెళ్ళాక జెండా ముడి విప్పగా తలకిందులుగా ఎగరడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వెంటనే జెండాను కిందకు దింపగా సిబ్బంది సరిచేసి మరోసారి ఎగరేశారు.

## విద్యార్థికి విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆర్థికసహాయం



ఖానాపురం(గౌతమ్ న్యూస్): విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ధర్మరావుపేట ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండల స్థాయిలో మొదటి స్థానంలో ఉన్న కుమారి గడ్డం అంజలి వారి తల్లిదండ్రులను విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో వారిని ఘనంగా సన్మానించారు.విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ తరపున రూ.5116 నగదు బహుమతిగా అందించడం జరిగింది. విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ బాధ్యులు మాట్లాడుతూ ఈ డబ్బులు అందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ప్రోత్సాహం అందించడానికి విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ తప్పక ఉంటుందని వారికి భరోసాను కల్పించారు.భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి, మీ తల్లిదండ్రులకు ,ఉపాధ్యాయులకు, సొసైటీ కి పేరు తీసుకరావాలని, ముందు ముందు మంచి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు విలేజ్ డెవలప్మెంట్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ కూస కుమార్ , సెక్రెటరీ తోట రవి , ఫౌండర్ ప్రెసిడెంట్ చెంచాల కృష్ణ , కమిటీ సభ్యులు మద్రాజు వెంకన్న ,ముంజాల సంజీవ,గాజె కుమారస్వామి,కన్నబోయిన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కత్తి పోట్లు దిగినా దొంగలను వదలని
## హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు రాష్ట్రపతి శౌర్య పతాకం



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): మాదాపూర్ జోన్‌లో 25 జూలై 2022లో జరిగిన ఓ చైన్ స్నాచింగ్ కేసులో ప్రాణాలకు తెగించి దొంగలను పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ యాదయ్య. కరుడుగట్టిన దొంగలు ఇషాన్ నిరంజన్, రాహుల్‌ను కనిపెట్టి పట్టుకోడానికి వెళ్లిన హెడ్ కానిస్టేబుల్ యాదయ్యపై కత్తులతో దాడి చేసిన దొంగలు. ఈ దాడిలో ఛాతి, వీపు, చెయ్యి, కడుపు భాగాల్లో గాయాలైన దొంగలను వదలని యాదయ్య. అత్యంత సాహస పురస్కారమైన రాష్ట్రపతి శౌర్య పతాకం యాదయ్యకు ప్రకటించిన కేంద్ర హోంశాఖ.. ఈ పురస్కారానికి దేశవ్యాప్తంగా ఎంపికైన ఏకైక పోలీస్ యాదయ్య.

# 17 18 తేదీల్లో చండీగఢ్ లో ఏఐకెఎఫ్ జాతీయ సమావేశాలు

## ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్




నర్సంపేట(గౌతమ్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల ఓటమి గుణపాఠాన్ని గుర్తుంచుకొని రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలని గత ప్రభుత్వంలో చేసిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. నర్సంపేట లోని స్థానిక ఓంకార్ భవన్ లో ఏఐకేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి మోడీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వ విధానాలతో దేశీయ వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయి రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఉత్పత్తి ఖర్చులు నాలుగింతలు పెరిగితే రైతులు పండించిన పంటల ధరలు మాత్రం తగ్గుతున్నాయని రైతులకు అండగా నిలవాల్సిన మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు వ్యవసాయాన్ని కట్టెపెట్టే విధంగా చర్యలు చేపడుతున్నదని గతంలో పెద్ద ఎత్తున ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమాలు చేపడితే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వెనక్కి తగ్గిన మోడీ ప్రభుత్వం నేటికీ ఆ చట్టాలను విధానాలను ఉపసంహరించుకోకుండా ముందుకు సాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గత పార్లమెంటు ఎన్నికల్లో గత మెజారిటీని తగ్గించి ఒంటరిగా అధికారంలోకి రాకుండా బిజెపిని మోడీని తగిన విధంగా గుణపాఠం చెప్పిన బిజెపి మోడీ ప్రభుత్వానికి చలనం లేకుండా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ క్రమంలో దేశ వ్యవసాయాన్ని రైతాంగాన్ని దేశాన్ని కాపాడేందుకు అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ (ఏఐకేఎఫ్) శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని అందులో భాగంగా ఈనెల 17 18 తేదీలలో పంజాబ్ రాష్ట్రం చండీగఢ్ పట్టణంలోని కిసాన్ భవన్ లో జాతీయ సమావేశాలు జరుగుతున్నాయని ఈ సమావేశాల్లో రైతు ఉద్యమ భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించబడుతుందని ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుండి తనతో పాటు మరో నలుగురు ప్రతినిధులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ ఇస్మాయిల్, కుసుంభ బాబురావు, రాష్ట్ర నాయకులు నాగెల్లి కొమురయ్య, జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం గోనె రామచందర్ బుడిమే సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ టీసీలో ఉత్తమ డ్రైవర్ గా నాగేశ్వర్ రావుకు అవార్డు





నర్సంపేట (గౌతమ్ న్యూస్): నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఖానాపురం మండలం మంగళారిపేటకు చెందిన పరిటాల నాగేశ్వర్ రావుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా డిపో మేనేజర్ చేతులమీదుగా ఉత్తమ డ్రైవర్ గా అవార్డును అందుకున్నారు.ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు, అవార్డు గ్రహీత నాగేశ్వర్ రావును అభినందించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట సొసైటీ చైర్మన్ బొబ్బల రమణరెడ్డి ,బూర సుమన్ ,అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ,మార్కెట్ డైరెక్టర్ గట్టి సారంగపాణి, వేంపల్లి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ జయంతి నిర్వహణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా అమరవేణి నర్సాగౌడ్

### అమరవేణి నర్సాగౌడ్ ను సన్మాణించిన రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): ఆగష్టు 18 నుండి 25 వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించె సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వారోత్సవాలకు రాష్ట్ర చైర్మన్ గా నూతి శ్రీకాంత్ గౌడ్ (తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్) ని, రాష్ట్ర కన్వీనర్ గా అమరవేణి నర్సాగౌడ్ (మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు) నిర్మల్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున బీసీ కార్పొరేషన్ చీఫ్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ నియమించి ఆదేశాలను జారీ చేయడం జరిగింది. నూతనంగా రాష్ట్ర కన్వీనర్ గా నియమించబడిన అమరవేణి నర్సాగౌడ్ ని స్థానిక ఆర్ అండ్ బీ విశ్రాంతి భవనంలొ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిసిల్ల రాజయ్య శాలువాతో సన్మానించడం జరిగింది. జయంతి నిర్వహణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా నియమించబడిన అమరవేణి నర్సాగౌడ్ ను రాష్ట్ర మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కొచాడి శ్రీహరిరావు, జిల్లా జడ్పీటీసీల జిల్లా ఫోరం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి తదితరులు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. నన్ను రాష్ట్ర కన్వీనర్ గా నియమించినదుకు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ , రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చీఫ్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ లకి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికీ అమరవేణి నర్సాగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాపన్న జయంతి వారోత్సవాలను విజయవంతం చేయడానికి నావంతు కృషి చేసి నాపైన పెట్టిన బాధ్యతలను విజయవంతం చేస్తానని నర్సాగౌడ్ అన్నారు.

## ఘనంగ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అన్నపురెడ్డిపల్లి,(గౌతమ్ న్యూస్): మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో 78 వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగ నిర్వహించారు.ప్రాథమిక కొన్నంత పాఠశాలలో జాతీయ జెండాను హెడ్మాస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యుపిఎస్ ప్రాథమిక కొన్నంత పాఠశాలలో ఆటలు పోటీలు మూడు రోజులు నిర్వహించారు ఫస్ట్ ప్రైస్ సెకండ్ ప్రైజ్ అబ్బుగూడెం యూత్ ఆధ్వర్యంలో ప్రైస్ డొనేషన్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో అబ్బుగూడెం యూత్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మరకాల లక్ష్మారెడ్డి, చెరుకూరి రవి, చిలుకూరి శ్రీనివాసరెడ్డి, ఆకుల నాగేశ్వరరావు, చెరుకూరి ప్రసాద్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరు అనూష, కళ్లం వెంకటేశ్వర్లు,గుడిమెట్ల రాంబాబు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు బి లక్ష్మణ్ హెడ్ మాస్టర్ , రమేష్ ,బాలు , రామ్మోహన్ , సుభద్ర , శంకర్, మరియు పేరెంట్స్ ప్రజలు, అంగన్వాడి టీచర్లు, అబ్బుగూడెం యూత్ తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం 78వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో గురువారం జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దైవాదీనం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి,అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలు శివారుతండాలలోని గ్రామపంచాయితీల్లోని కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేసి 78వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఎంపీడీవో దైవాదీనం,మండల పరిషత్ సిబ్బంది ఆయా గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా లిబయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా , నిర్వహించారు బయ్యారం గాంధీ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య యాదవ్ పిఎసిఎస్ బయ్యారం చైర్మన్ మూల మధుకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది అదేవిధంగా బయ్యారం బస్టాండ్ సెంటర్ లోని స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారిని స్మరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యారం సొసైటీ డైరెక్టర్ బండారి మల్లయ్య చల్లగుండ్ల వెంకట్ నారాయణ ఉప్పలపాటి బాబురావు ఉప్పలపాడు సొసైటీ డైరెక్టర్ గాడిదల కేతమల్లు వెంకట్రాంపురం డైరెక్టర్ శ్రీనివాస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు టి లింగయ్య, తగిర సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రవి నాయక్ జగ్గు తండా గ్రామ శాఖ అధ్యక్షులు భానుతు నాగరాజు యూత్ జిల్లా కార్యదర్శి వెంకటపతి పగడాల శ్రీను రాధాకృష్ణ శ్రీను బిక్షపతి చల్ల గోవర్ధన్ మండ నాగరాజు సోమిరెడ్డి హేమంత్ బిక్షం తదితరులు పాల్గొన్నారు



## జాతీయ మహిళా కమిషన్‌కి ఖుష్బూ రాజీనామా..



న్యూఢిల్లీ: ప్రముఖ నటి, భారతీయ జనతా పార్టీ(బీజేపీ) కీలక నేత ఖుష్బూ సుందర్ జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలి పదవికి రాజీనామా చేశారు. జూన్ 28 నుంచి అమలులోకి వచ్చే ఆమె రాజీనామాను ఆమోదించినట్లు మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ధృవీకరించింది.యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వచ్చేందుకే ఆమె రాజీనామా చేసినట్లు వెల్లడించింది. బుధవారం రోజు ఎక్స్ వేదికగా ఆమె తన నిర్ణయాన్ని పంచుకున్నారు. "రాజకీయాల్లో 14 ఏళ్ల అంకితభావం తర్వాత ఈ రోజు తన మనసు పరివర్తనను సూచిస్తుంది. మా పార్టీ బీజేపీకి సేవ చేయాలనే నా అభిరుచిని పూర్తిగా స్వీకరించేందుకు జాతీయ మమిళా కమిషన్‌కి రాజీనామా చేశాను" అని ఆమె ఎక్స్ వేదికగా ప్రకటించారు. జాతీయ మహిళా కమిషన్‌లో పనిచేసే అవకాశం కల్పించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ, హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మహిళా కమిషన్‌లో తన సేవలకు కొన్ని పరిమితులు ఉండటంతో, ఇప్పుడు రాజీనామా తర్వాత తనను తాను పూర్తిగా బీజేపీ మిషన్‌కి అంకితం చేసుకునే వీలు కలుగుతుందని ఆమె తన పోస్టులో వెల్లడించారు. తాను ఇప్పుడు హృదయపూర్వకంగా సేవ చేయడానికి స్వేచ్ఛను కలిగి ఉన్నట్లు చెప్పారు. క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్న తరుణంలో చెన్నైలోని బీజేపీ కార్యాలయం 'కమలాలయం'లో జరిగే జెండా కార్యక్రమానికి హాజరుకానున్నట్లు ప్రకటించారు. తమిళనాడులో ఎదగాలని అనుకుంటున్న బీజేపీకి ఖుష్బూ సుందర్ ప్రముఖ నాయకురాలిగా ఉన్నారు. ఈ నిర్ణయాన్ని కుష్బూ మద్దతుదారులు స్వాగతించారు.

## ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి అవమానం!..
## స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చివరిలో సీటు



న్యూఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని మోడీ ప్రభుత్వం ఘోరంగా అవమానించిందని సోషల్ మీడియా వేదికగా విమర్శలు వెల్లువెత్తున్నాయి. వాస్తవానికి పదేళ్ల తర్వాత కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కింది. ఇండియా కూటమి రాహుల్‌ను ప్రతిపక్ష నేతగా ఎన్నుకున్నారు. అధికారికంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కూడా రాహుల్‌ను ప్రతిపక్ష నేతగా ప్రకటించారు. అంటే కేంద్ర మంత్రికి ఉండే గౌరవం రాహుల్‌కి దక్కుతుంది. ఇక వాజ్‌పేయ్ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత సోనియాగాంధీకి ముందు వరుసలోనే సీటు కేటాయించారు. కానీ మోడీ 3.0 ప్రభుత్వం మాత్రం రాహుల్‌ను అవమానించేలా వెనుక వరుసలో సీటు కేటాయించారని.. అది కూడా ఒలింపిక్స్ క్రీడాకారుల వెనుక కూర్చోబెట్టడం ఏంటి? అని నెటిజన్లు ధ్వజమెత్తుతున్నారు. ఎర్రకోట వేదికగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాహుల్ సీటు కేటాయింపుపై సర్వత్రా తీవ్ర చర్చ సాగుతోంది. రాహుల్ సీటుపై తీవ్ర దుమారం చెలరేగడంతో రక్షణ శాఖ స్పందించింది. ఎర్రకోట దగ్గర రక్షణ శాఖే ఏర్పాట్లు చేస్తుంది. అయితే ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి కేంద్రమంత్రులతో సమానంగా ముందు వరుసలోనే సీటు కేటాయించామని.. అయితే తాను ఒలింపిక్స్ క్రీడాకారుల దగ్గర కూర్చుంటానని రాహుల్ చెప్పడంతోనే అలా జరిగిందని రక్షణ శాఖ వివరణ ఇచ్చింది. ముందు వరుసలో కేంద్రమంత్రులు అమిత్ షా, జై శంకర్, నిర్మలా సీతారామన్, భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, తదితరులు కూర్చున్నారు. అయితే ఈ విషయంపై రాహుల్ స్పందించారు. "ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. నేను ఎక్కడ ఉన్నా.. మీతోనే ఉంటా. మీలాగే ఉంటా. నిరంతరం భారతీయుల గొంతుకను అవుతాను" అంటూ వ్యాఖ్యానించారు.

## అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పంపై దాడి హేయమైన చర్య



**అమరావతి,:** నెల్లూరు జిల్లాలోని పొదలకూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ రాజ్యాంగానికి విలువలు లేకుండా పోయాయని విమర్శించారు. అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పంపై దాడి హేయమైన చర్య.. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం, జిల్లాలో ఒక పరిస్థితి ఉంటే.. సర్వేపల్లి నియోజవర్గంలో పరిస్థితి మరోలా ఉంది అని ఆయన పేర్కొన్నారు. 20 సంవత్సరాల తరవాత గెలిచిన సోమిరెడ్డి ప్రజలకు మంచి చేసే పనులు విస్మరిస్తున్నారు.. సోమిరెడ్డి, ఆయన కొడుకు రెండు సంచులు పట్టుకొని సాయంత్రానికి సంచుల నిండా డబ్బుతో ఇంటికి వెళ్తున్నారు అని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. ఇక, అధికారంలోకి వచ్చి రెండు నెలలు పూర్తి అవుతున్నా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేసింది శూన్యం అని కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. లే అవుట్స్ యజమానులను గందరగోళం చేసి వాళ్ల దగ్గర మామూళ్లు వసూలు చేసుకుంటున్నారు.. సోమిరెడ్డికి చెవుడు అనుకున్నాం.. కానీ ఈ మధ్య పిచ్చి కూడా పట్టింది అంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అరిచే కుక్క కరవదు.. అనే సామెత మాదిరిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అరుపులే తప్ప వాటిలో పస లేదు అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చెప్పుకొచ్చారు.